కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 16, జులై 2026 16 పేజీలు



అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సు



2లో



కరీంనగర్‌కు రూ.840 కోట్లతో కొత్త రూపు..!

2లో


కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) నిధులతో రాబోయే మూడు నెలల్లో కరీంనగర్ నగరాన్ని సరికొత్త రూపులో తీర్చిదిద్దే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ పర్యటనలో భాగంగా మంత్రి బండి సంజయ్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ చల్లా సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 47వ డివిజన్ రాంనగర్‌లోని సిద్ధార్థ స్కూల్ సమీపంలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

- మూడు నెలల్లో యూసీఎఫ్ పనులు ప్రారంభం
- మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

2లో

బంతి కోసం వెళ్లి..
బావిలో పడ్డ బాలుడు

రామగుండంలో కలకలం..
8వ తరగతి విద్యార్థి కోసం సహాయక చర్యలు



భూ రీసర్వేలో ఎలాంటి
పొరపాట్లకు తావుండొద్దు

రికార్డులు పక్కాగా.. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలి.. నిమ్మనపల్లి రీసర్వే, నిట్టూరు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



2లో

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: భూ రీసర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావుండొద్దు అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలును పరిశీలించారు.

ఐదుగురు నిందితులకు
జీవిత ఖైదు శిక్ష

- ఒక్కొక్కరికి 2వేలు రూపాయల జరిమానా
- బాధితురాలకి 12 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి
- జగిత్యాల జిల్లా ప్రధాన సెషన్స్,ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో న్యాయస్థానం అత్యంత కీలకమై న తీర్పు వెలువరించింది. ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ జగిత్యాల జిల్లా ప్రధాన సెషన్స్, ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి తీర్పునిచ్చారు. శిక్షతో పాటు నిందితులకు చెరో 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు,బాధితురాలైన మైనర్ బాలికకు 12 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. 2లో

కరీంనగర్‌కు
రూ.840 కోట్లతో కొత్త రూపు

మూడు నెలల్లో యూసీఎఫ్ పనులు ప్రారంభం
మోడల్ రోడ్లు, స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం:
కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) నిధులతో రాబోయే మూడు నెలల్లో కరీంనగర్ నగరాన్ని సరికొత్త రూపులో తీర్చిదిద్దే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. నగరాన్ని ఆధునిక మొలిక వసతులతో అభివృద్ధి చేసి, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ పర్యటనలో భాగంగా మంత్రి బండి సంజయ్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ చల్లా సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్లతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. 47వ డివిజన్ రాంనగర్‌లోని సిద్ధార్థ స్కూల్ సమీపంలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం 62వ డివిజన్‌లో శ్రీరామ బుక్ స్టాల్ లేన్ నుంచి మోర్ సూపర్ మార్కెట్ వరకు రూ.98 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతాం

కరీంనగర్‌లో మోడల్ రోడ్ల నిర్మాణంతో పాటు ప్రజల సౌకర్యార్థం స్కైవాక్‌లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నగర శివారు ప్రాంతాల్లోని కాలనీలు, గల్లీల్లో సైతం సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. మొలిక వసతుల కల్పన ద్వారా ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంతో పాటు నగరానికి మరింత అందాన్ని తీసుకొస్తామని పేర్కొన్నారు.

యూఐడీఎఫ్‌తో మరో రూ.50 కోట్లు

పట్టణ మొలిక సదుపాయాల అభివృద్ధి నిధి (యూఐడీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం కరీంనగర్‌కు మంజూరు చేసిన రూ.50 కోట్లతో కూడా పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని బండి సంజయ్ వెల్లడించారు. కేంద్ర నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రజలకు అవసరమైన మొలిక సదుపాయాలను కల్పించడం లక్ష్యమన్నారు.

ప్రజల సమస్యలపై ఆరా

శంకుస్థాపన కార్యక్రమాల అనంతరం మంత్రి స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రజలు చేసిన విజ్ఞప్తులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. మరో 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం ఇచ్చిన రూ.840 కోట్ల



నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులను కూడా ప్రారంభించబోతున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ...కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించిన 100 రోజుల్లోనే యూడీఎఫ్ నిధులను తీసుకొచ్చిన. మాపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం... సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా. గతంలో నిధుల్లేక ఇబ్బందులు పడేవాళ్లం.. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వలేని దుస్థితి. ఇయాళ గల్లా ఎగరేసుకుని అభివృద్ధి పనులు చేయించే సత్తా కార్పొరేటర్లకు వచ్చింది. ప్రజలు ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించడంతో ప్రధాని వద్దకు వెళ్లి కరీంనగర్ కు ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని కోరుతున్నాం. దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే యూసీఎఫ్ ఫండ్ ఇస్తే... ఆ జాబితాలో కరీంనగర్ కూడా చేరింది. ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినం. ఇవిగాకుండా అమ్రుత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అట్లాగే అర్బన్ డెవలెప్ మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లు వచ్చినయ్. వాటితో గల్లీల్లో రోడ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినం. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసింది. శరవేగంగా పనులు జరుగుతున్నాయి. తాజాగా 840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మారబోతున్నాయి. కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మిస్తాం. స్కై వాక్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తాం, నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ (మోటార్, ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు) వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ లో పార్కింగ్ సమస్య లేకుండా రూ.25 కోట్లతో శాశ్వత పరిష్కార పనులకు శ్రీకారం చుట్టినం. రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తున్నా.ఇక కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే... ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లు తీసుకొచ్చిన. రోడ్ల నిర్మాణం కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం. దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. అతి త్వరలో కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తాం. గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణ పనులకు సైతం అతి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాం. రాబోయే రోజుల్లో కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా... అభివృద్ధి చేస్తా.కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధిలో అగ్రగామిగా,ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నా శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నాని ఆ ప్రకటనలో బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు..

ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష

ఒక్కొక్కరికి 2వేలు రూపాయల జరిమానా
బాధితురాలికి 12 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి
జగిత్యాల జిల్లా ప్రధాన సెషన్స్,ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో న్యాయస్థానం అత్యంత కీలకమైన తీర్పు వెలువరించింది. ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ జగిత్యాల జిల్లా ప్రధాన సెషన్స్, ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి తీర్పునిచ్చారు. శిక్షతో పాటు నిందితులకు చెరో 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు,బాధితురాలైన మైనర్ బాలికకు 12 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. పోలీసుల కథనం ప్రకారం 2020 అక్టోబర్ నెలలో మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఒక మైనర్ బాలికపై లోకిని రాజేష్, దారంగుల సాయి కుమార్, మొగిలిపాక అనిల్ కుమార్,కుంచెపు శివ, కుంచెపు వెంకటేష్ అనే ఐదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటనపై అప్పటి మెట్‌పల్లి ఎస్.ఐ సదాకర్ కేసు నమోదు చేయగా, డీఎస్పీలు గౌస్ బాబా,రవీంద్ర రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమగ్ర దర్యాప్తు చేపట్టారు.నిందితులకు వ్యతిరేకంగా పటిష్టమైన సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు బాధితురాలి తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించారు.కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి నేరాన్ని నిరూపించడంలో కీలక పాత్ర పోషించారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నిందితులు ఐదుగురిని దోషులుగా ప్రకటిస్తూ జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు.ఈ తీర్పుపై జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పందిస్తూ మహిళలు, యువతులు, విద్యార్థినులు సమాజంలో ఎలాంటి వేధింపులు లేదా అన్యాయానికి గురైనా భయపడకుండా, నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, నేరస్థులు ఎంతటి వారైనా శిక్ష నుంచి తప్పించుకోలేరని ఈ తీర్పు ద్వారా స్పష్టమైందని అన్నారు. పోలీసులు,ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా వ్యవహరించి బాధితురాలికి వేగంగా న్యాయం చేకూర్చారని ఎస్పీ కొనియాడారు.ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా శ్రమించిన పీపీ రామకృష్ణారావు, ఇన్వెస్టిగేషన్ అధికారులు గౌస్ బాబా,రవీంద్ర రెడ్డి,అప్పటి ఎస్.ఐ సదాకర్,సీఎమ్ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్,కోర్టు కానిస్టేబుల్ రంజిత్,సీఎమ్ఎస్ కానిస్టేబుళ్లు కిరణ్ కుమార్,శ్రీధర్,రాజులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

బంతి కోసం వెళ్లి..
బావిలో పడ్డ బాలుడు

రామగుండంలో కలకలం..
8వ తరగతి విద్యార్థి కోసం సహాయక చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త: క్రికెట్ ఆడుతున్న సమయంలో బంతి తీసుకు రావడానికి వెళ్లిన ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు బావిలో పడిన ఘటన రామగుండంలో తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి సాత్విక్ ఈ ప్రమాదానికి గురయ్యాడు. స్థానికుల కథనం ప్రకారం.. కాజిపల్లికి చెందిన సాత్విక్ తన స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతుండగా బంతి సమీపంలోని బావి వైపు వెళ్లింది. దానిని తీసుకొచ్చేందుకు వెళ్లిన అతడు ఒక్కసారిగా కాలు జారి బావిలో పడిపోయాడు. ఇది గమనించిన తోటి విద్యార్థులు భయాందో ళనలకు గురై కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక బృందాల సహాయంతో విద్యార్థిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఘటనతో కాజిపల్లి గ్రామంలో ఆందోళన నెలకొంది. విద్యార్థి కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





భూ రీసర్వేలో ఎలాంటి
పొరపాట్లకు తావుండొద్దు

రికార్డులు పక్కాగా.. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలి.. నిమ్మనపల్లి రీసర్వే, నిట్టూరు పాఠశాలలను
ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: భూ రీసర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావుండొద్దు అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ భూ రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి సర్వే నంబర్‌ను వరుస క్రమంలో ఖచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా భూ రీ సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల తనిఖీలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థికి ప్రాథమిక విద్యా నైపుణ్యాలు తప్పనిసరిగా అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీ సర్వే సోమేశ్వర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయురాలు రాజమణి, అధికారులు పాల్గొన్నారు.

అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక బస్సు

చందుర్తి /ప్రభాతవార్త : అరుణాచల గిరి ప్రదక్షిణ కు వేములవాడ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సు వేస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ డిపో నుండి సూపర్ లగ్జరీ సర్వీస్ ఈనెల 27వ తేదీన సోమవారం మధ్యాహ్నం బయలుదేరుతుందని అరుణాచల గిరి ప్రదక్షిణ తో పాటు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం, కాణిపాక దేవస్థానం,గోల్డెన్ టెంపుల్, ఏలూరు, శక్తిపీఠం జోగులాంబ అమ్మవారు దర్శనం ఉంటుందన్నారు, గిరి ప్రదక్షలకు వెళ్లేవారు వేములవాడ ఆర్టీసీ బస్ స్టేషన్ నందు టికెట్ బుక్ చేసుకోవాలని లేదా డిపో మేనేజర్ ఫోన్ నెంబర్ 9959 2259 26 లేదా 9440 22 7866 నెంబర్లకు ఫోన్ చేసినా మీకు టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు, చందుర్తి లో గిరి ప్రదక్షణ బస్సు సౌకర్యంపై బుధవారం ప్రయాణికులకు అవగాహన కల్పించారు, ఆన్ లైన్ టికెట్ బుకింగ్ కొరకు సర్వీస్ నెంబర్ 755 55 సంప్రదించాలన్నారు, పెద్దలకు టికెట్టు 6,100 పిల్లలకు 4850 నిర్ణయించడం జరిగిందన్నారు, ఈ అవకాశాన్ని వేములవాడ పరిసర ప్రజలు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు, ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

రైలు కిందపడి కేబుల్ ఆపరేటర్ ఆత్మహత్య

ఆశ్రనయనాల మధ్య తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన దాసరి రామ్మూర్తి గౌడ్ (51)అనే కేబుల్ ఆపరేటర్ మంగళవారం రాత్రి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఆర్థిక ఇబ్బందుల వలన జీవితంపై విరక్తి చెంది జమ్మికుంట దుబ్బ మల్లన్న టెంపుల్ కి దగ్గర్లో రైల్ పట్టాలపై శ్రీమత వైష్ణవ దేవి కాట్ర ఎక్స్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య సుజాత ఇద్దరు కూతుర్లు ఉన్నారు.రామగుండం ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గంగారావు తిరుపతి కేసు నమోదు చేసుకుని పరిశోదన చేస్తున్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన పెట్టిన కూతురు

స్థానిక కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ ఆర్థిక ఇబ్బందులను



తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇటు జమ్మికుంట అటు సొంత గ్రామమైన ఓదెల మండలం కొలనూరు గ్రామంలో రెండు గ్రామాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.రామ్మూర్తి మృతితో ఆయన భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. తండ్రి మరణాన్ని తట్టుకోలేక చిన్న కుమార్తె సాయి ప్రీతి తన తండ్రి చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ఈ హృదయవిదారక దృశ్యం చూసిన బంధువులు, గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు.అనంతరం రామ్మూర్తి భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామమైన పెద్దపల్లి జిల్లా కొలనూరు గ్రామానికి తరలించగా, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. రామ్మూర్తి మృతితో కొలనూరు గ్రామంలోనూ, జమ్మికుంట పట్టణంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.ఒక కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోగా, ఈ ఘటన స్థానిక ప్రజలను కూడా తీవ్రంగా కలచివేసింది.

మరణించిన వారి స్మృతికి పచ్చని నివాళి

లచ్చయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో కలిసి మొక్క నాటిన సర్పంచ్

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన సందినేని లచ్చయ్య స్మృతిని చిరస్థాయిగా నిలిపే ఉద్దే శంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆయన కు టుంబ సభ్యులతో కలిసి మొక్కను నాటించారు. మర ణించిన వారి జ్ఞాపకాలను పచ్చని ప్రకృతితో ముడిపెట్టే ఈ కార్యక్రమం గ్రామస్థులను భావోద్వేగానికి గురిచేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, "ఈ మొక్కను మీ నాన్నతో సమానంగా భావించి ప్రేమతో సంరక్షించాలి. అది ఎదిగి పెద్ద చెట్టుగా మారినప్పుడు ఆయన జ్ఞాపకం కూడా చిరకాలం నిలిచి ఉంటుంది" అని కుటుంబ సభ్యులకు సూచించారు. ప్రతి కుటుంబం ఇలాంటి మంచి కార్యక్రమాలకు ముందుకు రావాలని, పర్యావరణ పరిరక్షణతో పాటు తమ ఆత్మీయుల జ్ఞాపకాలను కూడా సజీవంగా ఉంచవచ్చని ఆయన పేర్కొన్నారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా, సమాజంలో సానుకూల సందేశాన్ని తీసుకెళ్తోందని పలువురు గ్రామస్థులు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు సభ్యులు మండల సదానందం, 3వ వార్డు సభ్యులు గాజుల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ కుడుదల కుమార్, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన నేత్రదాత రాజయ్య

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన బోడకుంట రాజయ్య మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో, వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియాలను సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించనుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నేత్రదాతకు నివాళులర్పించి, సమాజ హితం కోసం గొప్ప నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులను అభినందించారు.

పోత్కపల్లి పీఎం పాఠశాలకు వాటర్ కూలర్ విరాళం

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కపల్లి పీఎం జి.వ.ఉ. పాఠశాలకు 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థి, రూప్ నారాయణపేట గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గాజేంగి శ్రీనివాస్ విద్యార్థుల కోసం మంచినీటి వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు స్వచ్ఛమైన, చల్లటి తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాటర్ కూలర్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో తాగునీటి విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వాటర్ కూలర్‌ను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూప్ నారాయణపేట సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రవి, ప్రధానోపాధ్యాయులు ఎబూసి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతర

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎలుక భావివాడలో బుధవారం గంగపుత్రుల ఆధ్వర్యంలో బోనాల పండుగ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనం నెత్తినెత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. యువతులు , యువకులు డిజే చప్పులతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి వేడుకల్లో పాల్గొని గంగపుత్ర సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళలు గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, నాయకులు రాజన్న ,నరేష్, రజనీకాంత్ ,వెంకటి,శంకర్ ,దేవేందర్, కిరణ్ తదితరులు ఉన్నారు

సాయంత్రం 5 దాటాకే ఓటరు సర్వే చేయాలి

ఆర్డీఓతో జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు.గ్రామంలోని 251,252,253 పోలింగ్ బూత్‌లలో బూత్ లెవెల్ ఆఫీసర్లతో కలిసి ఓటరు నమోదు ప్రక్రియ జరుగుతున్న తీరును ఆయన క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు.ప్రతి బూత్‌లో ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి స్థాయిలో నిర్వహించి,'సిర్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు,బూత్ స్థాయి కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఆర్డీఓతో ఫోన్ లో మాట్లాడి ఓటరు నమోదులో ఎదురవుతున్న పలు క్షేత్రస్థాయి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం వరినాట్ల సమయం కావడంతో రైతులు ఉదయం 9 గంటలకే వ్యవసాయ పనులకు వెళ్తున్నారని, బీఎల్ఓలు అందరూ స్థానిక గ్రామస్థులే కాబట్టి, రైతులు ఇంటికి తిరిగి వచ్చే సాయంత్రం 5 గంటల తర్వాత ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తేనే ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతం అవుతుందని సూచించారు. ఓటరు నమోదు గడువు మరో 9 రోజులు మాత్రమే ఉందని,ఇప్పటివరకు కేవలం 50 శాతం ప్రక్రియ మాత్రమే పూర్తయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంఆర్ఓ ఆఫీసులో ఫామ్స్ ఆన్‌లైన్ లో ఎంటర్ చేయడానికి కంప్యూటర్ ఆపరేటర్ల సంఖ్యను పెంచాలని కోరారు.

నేరాలు-దారుణాలు

బంతి కోసం వెళ్లి.. బావిలో పడ్డ బాలుడు

రామగుండంలో కలకలం..

8వ తరగతి విద్యార్థి కోసం సహాయక చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

క్రికెట్ ఆడుతున్న సమయంలో బంతి తీసుకురావడానికి వెళ్లిన ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు బావిలో పడిన ఘటన రామగుండంలో తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి సాత్విక్ ఈ ప్రమాదానికి గురయ్యాడు.స్థానికుల కథనం ప్రకారం.. కాజిపల్లికి చెందిన సాత్విక్ తన స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతుండగా బంతి సమీపంలోని బావి వైపు వెళ్లింది. దానిని తీసుకొచ్చేందుకు వెళ్లిన అతడు ఒక్కసారిగా కాలు జారి బావిలో పడిపోయాడు. ఇది గమనించిన తోటి విద్యార్థులు భయాందోళనలకు గురై కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక బృందాల సహాయంతో విద్యార్థిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఘటనతో కాజిపల్లి గ్రామంలో ఆందోళన నెలకొంది. విద్యార్థి కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

24 గంటల్లోనే హత్య కేసు నిందితుడి అరెస్ట్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ఈ నెల 14వ తేదీన దబ్బు తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన కాంపల్లి హనుమయ్యను హత్య చేసి పరారైన నిందితుడు గాజుల రాజ నర్సయ్యను పోలీసులు 24 గంటల్లోపే అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని దొంగలమర్రి చెక్‌పోస్ట్ వద్ద పట్టుకొని అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో మల్యాల్ సీఐ ఎం. రాజ్‌కుమార్, కొడిమ్యాల ఎస్ఐ ఎ. నరేష్ కుమార్ గారు కీలక పాత్ర పోషించారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు

డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు హెచ్చరించారు. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిన 11 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీంజా కోహిర్కర్ ముందు హాజరుపరిచారు. నిందితులను విచారించిన మేజిస్ట్రేట్ 9 మందికి 15500 రూపాయల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల్లో ఒకరికి 1 రోజు జైలు శిక్ష, మరొక ఆటో డ్రైవర్ కు 2 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. జైలు శిక్ష పడిన ఇద్దరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని, అతివేగంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు సూచించారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

బాధిత కుటుంబానికి పరామర్శ

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన పాముల మల్లయ్య మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. మృతుడు పాముల మల్లయ్య గ్రామ ప్రజల నోళ్లలో నాలికలా ఉండేవాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వనం రామచందర్ రావు తోపాటు గ్రామస్తులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేశారు. బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పరామర్శించిన వారిలో రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపన్న, నాయకులు బర్ల శ్రీనివాస్, మేడగొని రాజన్న, పులి రాజేశం, రేగళ్ల మధు, నస్పూరి గట్టయ్య, నల్లూరి లింగయ్య, దుర్శెడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

వార్షిక తనిఖీల్లో భాగంగా కథలాపూర్

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

మహిళల భద్రతకు ప్రాధాన్యం

నేరాల నియంత్రణకు కఠిన చర్యలు



కథలాపూర్, ప్రభాతవార్త :

ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, మహిళల భద్రతకు ప్రాధాన్యం, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగం బుధవారం కథలాపూర్ పోలీస్ స్టేషన్ లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్‌లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని, ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలి అని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు. తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల సిఐ లక్ష్మీ నారాయణ, డి సి ఆర్ బి ఎస్.ఐ ప్రదీప్, కథలాపూర్ ఎస్సై రవి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు తోర్పాటు అందిస్తున్నారు. ఎన్ఎస్ఎస్పిఒ గంగాపుసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, సంధ్య, స్వరూప ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. .

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావును సన్మానించిన డా. పేట భాస్కర్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావును ఆయన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా దండోర దినపత్రిక ఎడిటర్ డా. పేట భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడ్పుల గంగారాం పాల్గొన్నారు.

27వ వార్డులో ఓటర్ ఎన్యుమరేషన్ కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని 27వ వార్డులో స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం లో ఓటర్ ఎన్యుమరేషన్ కార్యక్రమం జరిగింది. స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు, బిజెపి నాయకులు, బిఎల్ఓ లు బి ఎల్ ఏ ల తో పాటు 27వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఓటర్లకు సలహాలు సూచనల ద్వారా వారి ఎన్యుమరేషన్ ఫామ్ లను నింపడానికి సహకరించారు.ఎన్యుమరేషన్ ఫామ్స్ ను ఖచ్చితముగా నింపి తమ సంబంధించిన బిఎల్ఓ లకు తిరిగి ఇవ్వాలన్నారు.



జన్మదిన వేడుకను సేవా దినంగా మార్చిన యువ దాత సూరు శేఖర్

ఒడ్డాడ్ ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్ విరాళం

- విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ

భీమారం, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, ఆధునిక విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో భీమారం మండలంలోని ఒడ్డాడ్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ ప్రొజెక్టర్‌ను బుధవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యుడు సూరు రమేష్ చేతుల మీదుగా ప్రొజెక్టర్‌ను ప్రారంభించారు. గ్రామానికి చెందిన యువ దాత సూరు శేఖర్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్‌ను విరాళంగా అందించారు. అలాగే విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలను పంపిణీ చేసి విద్య పట్ల తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా, ఫలవంతంగా మారుస్తుందని తెలిపారు. సమాజ అభివృద్ధికి విద్యే పునాది అని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఎంఈఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా దృశ్యరూపంలో బోధన అందించడం వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాలపై మెరుగైన అవగాహన ఏర్పడి విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడిన సూరు శేఖర్ ఇతర యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.సూరు శేఖర్ చేసిన సేవను గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్ కుమార్, కంప్లెక్స్ హెచ్ఎం వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి రమ్య, వార్డు సభ్యులు సూరు రమేష్, కారుకురి లక్ష్మి, యువకులు కారుకురి రాకేష్, దార్ల చంటి, ఉపాధ్యాయులు మహేందర్, మురళి, లింగమూర్తి, ధనలక్ష్మి, ప్రశాంతరేఖ, నాగరాణి, లాస్య, అంగన్‌వాడీ బావమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ శైలజ, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఆధునిక సమాజానికి అనుగుణంగా తమను తాము నవీకరించుకోవాలి

జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉపాధ్యాయులు ఇప్పుడు వస్తున్న నూతన పోకడలను అందిపుచ్చుకొని ఆధునిక సమాజానికి అనుగుణంగా తమను తాము నవీకరించుకోవాలి అని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఓల్డ్ హైస్కూల్లో గత మూడు రోజులుగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కృత్రిమ మేధను ఉపయోగించేలా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ప్రతి వారు వారి వృత్తిలో వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారని, ఉపాధ్యాయులు కూడా మెరుగుపరుచుకుంటేనే బోధన సులువుతుందని వారన్నారు, దానికి వారి వైద్య వృత్తిని ఉదాహరణగా చెప్పారు తమను తాము నిరంతరం నైపుణ్యాలను పెంచుకుంటేనే వైద్య రంగంలో రానిస్తామని అలాగే ఉపాధ్యాయులు కూడా నిరంతరం ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా బోధన మెలకువలను మెరుపరచుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి విద్యను అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఓటమికి నిరాశపడకుండా ఉండేలా విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మ స్థైర్యాన్ని నింపాలని ,తాను పదవ తరగతిలో ఫెయిల్ అయినా కూడా తర్వాత పెద్ద డాక్టర్ ను కాగలిగానని తెలిపారు గత ఎస్ఎస్సి ఫలితాలు జిల్లా నాలుగవ స్థానం రావడం మరియు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు పాఠశాలలోనే భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము మండల విద్యాధికారి చంద్రకళ అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు రిసోర్సెస్ పర్సన్స్ పరమేశ్వర్ జగదీశ్వర్ రాజకుమార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



మున్సిపల్ నిబంధనల ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

35వ వార్డులో శానిటేషన్ పనుల పరిశీల

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మున్సిపల్ నిబంధనల ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలి అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సూచించారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని 35వ వార్డు అమర్ నగర్ పెర్కవాడలో శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్, నాయకులు చైర్మన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 35వ వార్డు అభివృద్ధికి గాను 53.32 లక్షల రూపాయలు కేటాయించారని, త్వరలోనే ఆ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించే ఇంటి యజమానులు మున్సిపల్ నిబంధనల ప్రకారం రోడ్డుకు ఇంటి సెట్ బ్యాక్ ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎసఐఆర్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిఒక్కరు ఎసఐఆర్



ప్రోగ్రాంలో పాల్గొని ఓటర్ నమోదు చేసుకోవాలని, బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎలఓ), మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు కౌన్సిలర్లు తమ వార్డుల్లో బీఎలఓ, వార్డ్ ఆఫీసర్ల సహకారంతో ఓటరు నమోదును త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేవానంది రమాదేవి, టీపీఓ నరేష్, టీపీఎస్ వినయ్, వార్డ్ ఆఫీసర్లు మహేష్, సమీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, మెప్మా ఆర్పీ సంధ్య పాల్గొన్నారు.

ఉచిత పోలీస్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఉచిత పోలీస్ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక పరీక్షలకు సిద్ధమవుతున్న పెద్దపల్లి జిల్లా యువత కోసం పోలీస్ యువశక్తి ఉచిత శిక్షణ ఎంపిక కార్యక్రమం పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న పెద్దపల్లి జిల్లా యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు నాణ్యమైన ఉచిత శిక్షణ అందించడం ద్వారా రాష్ట్ర పోలీస్ నియామకాల్లో జిల్లా నుండి అధిక సంఖ్యలో అభ్యర్థులు విజయాలు సాధించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను జూలై 19 ఆదివారం ఉదయం 6 గంటలకు గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం సీఈఆర్ క్లబ్ లో నిర్వహించనున్నట్లు చెప్పారు.



ముందుగా ఫిజికల్ టెస్ట్, అనంతరం రాత పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పురుష అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు, మహిళా అభ్యర్థులకు 800 మీటర్ల పరుగు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశం పెద్దపల్లి జిల్లా అభ్యర్థులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 17, 2026 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8333044460, 9949725997, 8106807784, 9573688952 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన పార్టీలో చిలుక ఆనంద్ న్యాయవాది చేరిక

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన చిలుక ఆనంద్ న్యాయవాది తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క చేతుల మీదుగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.పార్టీ కోసం మీలాంటి యువత న్యాయవాదులు నిరంతరం కృషి చేసి పోరాటం చేయాలని అలాగే పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా పని చేయాలనీ కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కవితక్క మాట ఇచ్చారు.కవితక్క నామీద నమ్మకం ఉంచి పార్టీలో చేర్చుకోవడానికి కవితక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి ఇన్‌ఛార్జిగా కొమురయ్య యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రక్షణ సేన పార్టీ పెద్దపల్లి శాసన సభ నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా సలేంద్ర కొమురయ్య యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సలేంద్ర కొమురయ్య యాదవ్‌ను పెద్దపల్లి శాసనసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవీ అప్పగించినందుకు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన పేర్కొన్నారు.

కనగర్తిలో ఆకస్మిక వాహనాల తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు.. సీఐ.

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో బుధవారం సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, పొత్కపల్లి ఎస్ఐ సనత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారుల వెంట ద్విచక్ర వాహనాలు సహా ఇతర వాహనాలను తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. మైనర్లు వాహనాలు నడపడం, పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సీఐ రంజిత్ రావ్ సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోత్కపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌టీపీసీ ఈఎస్ఐ డిస్పెన్సరీలో సమస్యలపై జాయింట్ డైరెక్టర్‌కు కార్మిక జేఏసీ వినతి

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

ఎన్‌టీపీసీ టౌన్‌షిప్ (టీటీఎస్)లోని ఈఎస్ఐ డిస్పెన్సరీని బుధవారం సందర్శించిన ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ (వరంగల్) హేమలతకు ఎన్‌టీపీసీ కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. డిస్పెన్సరీలో వైద్యుల కొరత, అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం వల్ల కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేఏసీ నాయకులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.డిస్పెన్సరీలో నెలకొన్న సమస్యలను జాయింట్ డైరెక్టర్‌కు వివరించగా, వాటిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చినట్లు కార్మిక నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక వర్గ జిల్లా అధ్యక్షుడు హైమద్ బాబా, హెచ్ఎంఎస్ నాయకుడు డి. సత్యం, బీఎంఎస్ నాయకుడు టి. శ్రీనివాస్, టీయూసీఐ నాయకుడు పి.ఎన్. భూషణ్, కేసీఎంఎస్ నాయకుడు సి.హెచ్. సత్యం, గోదావరి యూనియన్ నాయకుడు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు. కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.



14 ఏళ్ల అనుబంధానికి కన్నీటి వీడ్కోలు

పెంచుకున్న కుక్క కు సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు

కుటుంబ సభ్యుడిలా సాగనంపిన దంపతులు

అంతిమయాత్రలో పాల్గొన్న కాలనీవాసులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

మూగజీవి అయినా.. మనసుకు చేరువైతే కుటుంబ సభ్యుడే అవుతాడని గోదావరిఖని గాంధీనగర్‌లో జరిగిన ఓ ఘటన మరోసారి చాటిచెప్పింది. పద్నాలుగు సంవత్సరాలుగా ఇంటి సభ్యురాలిలా పెంచుకున్న పెంపుడు శునకం ఖిఅమ్ములుఖి మృతి చెందడంతో గుండేటి లక్ష్మీ-మల్లేశం దంపతులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చి ఖిఅమ్ములుఖి శాశ్వతంగా దూరం కావడాన్ని వారు జీర్ణించుకోలేక బోరున విలపించారు.చిన్నప్పటి నుంచి అప్యాయంగా పెంచుకున్న ఖిఅమ్ములుఖి ఇంటికి కాపలాదారుగానే కాకుండా కుటుంబంలో ఒక సభ్యురాలిగా అందరి ప్రేమను పొందింది. ఇంట్లో సంతోషం, బాధ ఏదైనా కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నట్టే ఆ శునకం కూడా వారితో మమేకమైంది. అలాంటి జీవి మృతి చెందడంతో ఇంటి పెద్దను కోల్పోయినట్టే ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.ఖిఅమ్ములుఖి పట్ల తమ ప్రేమకు గుర్తుగా దంపతులు సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. పూలతో అలంకరించి, చివరి చూపు చూసి, కన్నీరుమున్నీరుగా వీడ్కోలు పలికారు. ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు గాంధీనగర్ కాలనీవాసులు కూడా పాల్గొని నివాళులర్పించారు. స్వార్థం లేని ప్రేమకు ప్రతిరూపంగా నిలిచిన ఖిఅమ్ములుఖికు ఇచ్చిన ఈ భావోద్వేగ వీడ్కోలు అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. మానవత్వం అంటే మనుషులకే కాదు, మనతో జీవించే ప్రతి ప్రాణికీ ప్రేమ, గౌరవం ఇవ్వడమేనని గాంధీనగర్ ఘటన మరోసారి గుర్తు చేసింది.





ఓటర్ల సర్వే ప్రక్రియను పరిశీలించిన బీజేపీ నాయకులు

బీర్‌పూర్, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు విస్తృతంగా పర్యటించి, ఓటర్ల సర్వే (సార్) ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల బీజేపీ సీనియర్ నాయకుడు నలుమట్ల తిరుపతి, ముప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తుంగూరు గ్రామంలో జరుగుతున్న ఓటర్ల సర్వే ప్రక్రియను నాయకులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో ముఖాముఖిగా ముచ్చటించి, సర్వే ప్రక్రియపై వారికి ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఎంతో ముఖ్యమైనదని, ప్రభుత్వం ద్వారా అందజేసిన ఆప్లికేషన్ ఫారాలను ప్రతి ఒక్కరూ అర్హతను బట్టి పూర్తి వివరాలతో నింపి సంబంధిత బీఎల్వోలకు, అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటు హక్కు నమోదు విషయంలో ఏ ఒక్కరూ నిరక్ష్యంగా వ్యవహరించకూడదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా కాపాడుకోవాలని కోరారు. గ్రామాలలో ఓటర్ల నమోదు, సర్వే ప్రక్రియపై ఎవరికి ఎటువంటి సందేహాలు ఉన్నా బీజేపీ నాయకుల దృష్టికి తీసుకురావాలని, వాటి నివృత్తికి తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలియజేశారు.ఈ పర్యటన కార్యక్రమంలో బీర్‌పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఆడేపు నర్సయ్య, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నారపాక అశోక్, కోమన్ పల్లి సర్పంచ్ సిపతి రమేష్, ఉయ్యాల స్వామి, బండారి రవి మరియు పెద్ద సంఖ్యలో స్థానిక యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన జగిత్యాల నియోజకవర్గ ఇన్ చార్జీగా పవన్ రావు

ప్రకటించిన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:తెలంగాణ రక్షణ సేన జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జీగా పునుగోటి పవన్ రావును నియమించారు. ఈ మేరకు పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత బుధవారం ప్రకటన విడుదల చేశారు. జగిత్యాల మండలం మోరపల్లి గ్రామానికి చెందిన పవన్ రావు ఉన్నత విద్యావంతుడు. వ్యాపార రంగంలో స్థిరపడిన పవన్ రెండు దశాబ్దాలుగా కల్వకుంట్ల కవితతో కలిసి తెలంగాణ జాగృతి కార్యక్రమాల్లో మరుకుగా పాల్గొంటున్నారు.

బీఆర్ఎస్ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమే

మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,
రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్
వాకిటి సత్యం రెడ్డి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి అన్నారు. మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి చౌకబారు రాజకీయాలకు పాల్పడటం సరికాదన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు ఎల్‌నినో ప్రభావమే కారణమని, ఇది తెలంగాణకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు సంవత్సరాల్లో రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి జరిగిందని గుర్తుచేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి వ్యవస్థను పూర్తిస్థాయిలో బలోపేతం చేయలేదని, డీ29 కాలువకు కనీసం ఒక గేట్‌ను కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. యూరియా సరఫరా విషయంలో ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టిందని, ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. అలాగే రైతులు పండించిన వరి, మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేసి వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, పాత ధర్మరాజ్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ ఇప్పపల్లి గణేష్, వంగ అశోక్ యాదవ్, మొగిలి రాజేందర్, సమీర్ సర్కార్, అన్వర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించిన జువ్వాడి నర్సింగరావు, మైలారపు లింబాద్రి

విద్యార్థినులతో కలిసి అల్పాహారం..
హాస్టల్ సౌకర్యాలపై ఆరా



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : పట్టణంలోని అరపేట ప్రాంతంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల హాస్టల్‌ను తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి లు బుధవారం ఉదయం సందర్శించారు. ఉదయం అల్పాహార సమయంలో హాస్టల్‌కు చేరుకున్న వారు విద్యార్థినులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కూర్చుని అల్పాహారం చేస్తూ వారి విద్యాభ్యాసం, హాస్టల్‌లోని వసతులు, అందుతున్న సౌకర్యాల గురించి ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాస్టళ్లలో అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఒంకార్ నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల నరేష్ , పందిరి రమేష్ , నూనుగొండ నరేష్, గుడికందుల అజయ్, మసుల ప్రవీణ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్, స్థానిక వార్డు ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.

మల్లాపూర్, ప్రభాతవార్త: మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం జువ్వాడి నరసింగ రావు భూమి పూజ, ప్రారంభోత్సవాలు బుధవారం రోజున నిర్వహించారు. ఈసందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతు బీమా చెక్కులు పంపిణీ సర్ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానాల మోహన్ రెడ్డి కోపరేట్ రాష్ట్ర చైర్మన్ గారు వచ్చినా రు చిట్టాపూర్ గ్రామంలో ఐదు లక్షల సిసి రోడ్ కు మరియు గుండంపల్లి లో అంగన్వాడి బిల్డింగ్ కు కొత్తగా మరియు 10 లక్షల సిసి రోడ్లు ప్రారంభించడం జరిగింది. తదుపరి వెంకటరావుపేట గ్రామంలో 35 లక్షల అభివృద్ధి పనులు సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది .తదుపరి గ్రామపంచాయతీ ఆవరణలో సర్ ప్రోగ్రాం లో పాల్గొని మహిళలకు అక్కడ ఉన్న ప్రజలకు ఓటు హక్కు గురించి ప్రతి ఒక్కరికి వివరంగా చెప్పడం జరిగింది . కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అధర్య పడకండి నేనున్నాను అని భరోసా ఇవ్వడం జరిగింది గొర్రెపల్లి గ్రామం నందు ఐదు లక్షల చెక్కు భరోసా చెక్కు ఇవ్వడం జరిగింది. మల్లాపూర్ పార్టీ కార్యాలయం నందు నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ మిత్రులకు సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులుఎలాల జలపతి రెడ్డి, మాజీ ఎంపీపీలు,మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



బిస్మిల్లా మసీదులో నూతన వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలోని బిస్మిల్లా మసీదులో రూ.70 వేల వ్యయంతో నిర్మించనున్న నూతన మంచినీటి వాటర్ ట్యాంకు పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే బిస్మిల్లా మసీదులో భక్తులకు, స్థానిక ప్రజలకు స్వచ్ఛ మైన తాగునీరు అందుబాటులో ఉండేలా నూతన వాటర్ ట్యాంకు నిర్మా ణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగిస్తామని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, కౌన్సి లర్లు బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, ఖాజా అజిముద్దీన్, నునుగొండ నరేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్, బంగారుకాళ్ళ కిషోర్, ముఖిమ్, లతీఫ్ ఖాన్, ఏఈ లక్ష్మి, జావీద్‌తో పాటు పలువురు మైనారిటీ నాయకులు, పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ అదాలత్ విజయవంతం చేద్దాం

సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు .



మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త: పట్టణంలోని కోర్టులో ఈనెల 18న జరిగే చెక్ బౌన్స్ స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేద్దాం అని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యం లో బుధవారం బార్ అసోసియేషన్ సభ్యులతో ప్రత్యేక లోక్ అదాలత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెక్ బౌన్స్ కేసుల పెండెన్సీ తగ్గించడానికి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అదాలత్ ను విజయవంతం చేయడానికి ప్రతి న్యాయవాది సహకరించాలని పిలుపునిచ్చారు. వారంట్ ఉన్న కేసుల్లోనే కాకుండా, రాజీ పడదగ్గ కేసుల్లో న్యాయవాదులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి, ఏపీపి ప్రణయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్స య్య, కోటగిరి వెంకట స్వామి, పుప్పాల భానుమూర్తి, కటకం వేణుగోపాల్, బక్కూరి రమేష్, పసునూరి శ్రీనివాస్, బిగుల్ల శంకర్, అలాల శంకర్, అందె సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

భూముల రిసర్వే కు రైతులు సహకరించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భూముల రి సర్వేకు రైతులంతా సహకరించాలని సిరిసిల్ల ఆర్డిఓ శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం శ్రీనివాసపురం భూముల రి సర్వే పై బుధవారము స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. అధునాతన సాంకేతిక జిపిఎస్ ద్వారా భూములు సర్వే నిర్వహించ బడుతుందని తెలిపారు. సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. సర్వే ప్రకారం కాస్తు లో ఎవరు ఉంటే భూమి వారిదేనని అన్నారు. సర్వే సమయంలో ముందస్తు సమాచారం రైతులకు ఉంటుందని, ఎన్ని పనులున్నా రైతులు సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి వ్యక్తికి నోటీసు ఇచ్చిన 15 రోజులలోపు వారి అభ్యంతరాలు తీసుకోనున్నట్లు వివరించారు. సాగులో ఉన్నవారికి ఎలాంటి అన్యాయం జరగదని వారికి పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. భూ సర్వే పై ప్రైవేట్ సర్వేలు చెల్లవని తేల్చి చెప్పారు. మోకాపై ఎంత భూమి



ఉంటే అంతా రాయడం జరుగుతుందన్నారు. సర్వేయర్ కు రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. వారికి ఇబ్బందులు కలిగిస్తే రైతులకే నష్టం జరుగుతుందన్నారు. సర్వేపై రైతులకు డెమో ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే వెంకటాచారి, తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల సర్వేయర్ చంద్రమోహన్, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి లతోపాటు పలువురు వార్డు సభ్యులు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

నేరాల నియంత్రణలో పోలీసు అధికారులు నిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్థవంతమైన పోలీసింగ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, శాస్త్రీయ ఆధారాలతో పటిష్ఠమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.సీసీటీఎన్ఎస్ 2.0, ఈసాక్ష్యా, నాట్‌గ్రిడ్ వంటి సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగించి కేసుల దర్యాప్తును వేగవంతం



చేయాలని సూచించారు.దొంగతనం కేసులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని సీసీటీవీ ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాల సహాయంతో త్వరితగతిన ఛేదించి, దొంగిలించిన సొత్తును బాధితులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, మొగిలి, మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

హైమాస్ లైట్లను ప్రారంభించిన గజ్జెల రాజు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామములో ఎస్ డిఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు ప్రారంభించారు.హైమాస్ లైట్ల ఏర్పాటుకు కృషి చేసిన సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా బంధనకల్ గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు గజ్జెల రాజు ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ల బాల్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు రంజిత్,గుండెల్లి శ్రీనివాస్,ఆత్మ కమిటీ డైరెక్టర్ తుపాకుల శ్రీనివాస్,ఉచిడి బాల్ రెడ్డి,బండారి సాయి,పొన్నం రాజయ్య,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి,కస్తూరి కార్తీక్ రెడ్డి,నరేష్,శ్రీనివాస్,రాములు,కనకయ్య,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాల పరామర్శ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇరువురు యువకులు కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం బుధవారము పరామర్శించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటలింగం కుమారుడు కోట అనిల్, బంగ్లా సుదర్శన్ గౌడ్ మనుమడు బంగ్లా అన్వేష్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్యాల రాజ్‌వీర్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్, పార్టీ నాయకులు ఎర్ర నరసయ్య. గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, అక్కపల్లి బాలయ్య, శనిగరపు శంకర్, బంగ్లా రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, దోశల చంద్రం, దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి శనిగరపు నరేష్, కుడెల్లి ప్రవీణ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

మురికి కాలువను శుభ్రం చేసిన వార్డు కౌన్సిలర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: వార్డు సమస్యలు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యయ వైఖరి నిరసనగా వార్డు కౌన్సిలర్ పారిశుద్ధ కార్మికుడిగా వార్డులోని మురికి కాలువను శుభ్రం చేసిన ఘటన బుధవారం సిరిసిల్ల మున్సిపల్ లో చోటుచేసుకుంది . ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ వెంకట్రాజం మాట్లాడుతూ వార్డులోని సమస్యలు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పట్టింపుకోకపోవడంతో వార్డులోని సమస్యలను పరిష్కరించే బాధ్యత తనపై ఉందని కాల్వ శుభ్రం చేయడం జరిగిందన్నారు. డ్రైనేజీ శుభ్రం చేయడం అక్కడి స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయగా, అది వైరల్గా మారింది. వీడియో చూసిన నెటిజన్లు ఖిఖిప్రజా ప్రతినిధి అంటే ఇలానే ఉండాలినీ ఇతర కౌన్సిలర్లు కూడా ఈ విధంగా సమస్యల పరిష్కారంలో ముందుంటే పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. వార్డు ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానన్నారు సిరిసిల్ల మున్సిపల్ పాలకపక్షం బి ఆర్ ఎస్ పార్టీ మునిసిపల్ పాలకవర్గం వార్డులలోని సమస్యలు పరిష్కరించడం గాలికి వదిలేసినట్లుగా ఉందన్నారు.

నార్మల్ డెలివరీలు అయ్యేలా ప్రోత్సహించాలి

గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలిజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

నవజాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నార్మల్ డెలివరీలు అయ్యేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సంకల్ప్ లో భాగంగా నవజాత శిశువుల మరణాల నివారణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల గైనకాలజిస్టులు, చిన్న పిల్లల వైద్య నిపుణులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత మూడు నెలల్లో నవజాత శిశువుల మరణాలు, కారణాలపై సుదీర్ఘ సమీక్ష చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ఎస్ఎన్ సీ యూలో సేవలపై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ నవ జాత శిశువుల మరణాల శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని తెలిపారు. జిల్లాలో మరణాలు సున్న శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు క్రమం తప్పకుండా అన్ని ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆదేశించారు. బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు.అందరి వైద్య పరీక్షల వివరాలు భద్రపర్చాలని స్పష్టం చేశారు. గర్భిణులతో అవసరమైన వ్యాయామం .ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు ఎక్కువ సంఖ్యలో అయ్యేలా చూడాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణులకు మాత్రమే సీ సెక్షన్ ఆపరేషన్లు చేయాలని స్పష్టం చేశారు. బాలింతలు అప్పుడే పుట్టిన పిల్లలకు ముర పాలు ఇవ్వడం, ఇతర జాగ్రత్తలపై వైద్యులు, సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు.నెలలు నిండని, తక్కువ బరువుతో పుట్టిన నవ జాత శిశువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, డీ సీ హెచ్ ఎస్ రవీందర్, మెడికల్ ఆఫీసర్లు, గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ లో కూచిపూడి నృత్య ప్రదర్శన

ముస్తాబాద్ ప్రభాత వార్త:



నామాపూర్ మోడల్ స్కూల్ లో సుప్రసిద్ధ కూచిపూడి నృత్య కళాకారిణి నాట్య మయూరి కళరత్న నాట్య శిరోమణి రేఖ సతీష్,ఆధ్వర్యములో కూచిపూడి ప్రదర్శన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాట్యములోని మెలకువలు,నాట్యము యొక్క గొప్పదనాన్ని కలల యొక్క ప్రాధాన్యతను వివరించారు.నాట్య ప్రదర్శన అనంతరం మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం కళాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ కొండల్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లిని దర్శించుకున్న వెలిచాల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని అనంతగిరి గ్రామంలోని ప్రసిద్ధ ముత్యాల పోచమ్మ తల్లి దేవాలయంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించి కరీంనగర్ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని,వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ప్రార్థించారు

నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వారు వెలిచాల రాజేందర్ రావుతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సంక్షేమం,సుభిక్షం కోసం అమ్మవారిని వేడుకున్నారు

ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపర్చేందుకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్జెక్టుల వారీ వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని జ్ఞాన హైస్కూల్లో ఆంగ్లం సబ్జెక్టుకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన కలెక్టర్, శిక్షణ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ (ఆర్పీ) బోధనను తరగతి గదిలో కూర్చొని ప్రత్యక్షంగా వీక్షించి, ముఖ్యంగా ....కృత్రిమ మేధ ..ను తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసానికి ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చనే అంశంపై అందించిన శిక్షణను ఆసక్తిగా పరిశీలించారు.ఆంగ్ల భాష బోధనలో స్పోకెన్ ఇంగ్లీష్, విద్యార్థికేంద్రిత బోధనా పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కృత్రిమ మేధ ఆధారిత బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూశిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడంలో ఆధునిక బోధనా విధానాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణా అవకాశాలను ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణి

పేద ప్రజలకు అండగా నిలుస్తున్న బి ఆర్ ఎస్ శ్రేణులు

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన శనిగరపు శైలజకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న శైలజ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తో తాళ్ల ధర్మారం గ్రామంలో నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్న బిఆర్ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించారు. గ్రామంలో ఏ ఆపద వచ్చినా తామున్నామంటూ బాధితులకు భరోసా కల్పించడంలో మరియు వారికి ప్రభుత్వ పరంగా లబ్ధి చేకూర్చడంలో స్థానిక బిఆర్ఎస్ నాయకత్వం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని గ్రామస్తులు కొనియాడారు. కష్టకాలంలో తమ విన్నపానికి సానుకూలంగా స్పందించి, తక్షణమే సీఎంఆర్ఎఫ్ చెక్ మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి కి మరియు నిరంతరం తమకు అండగా నిలిచిన స్థానిక బిఆర్ఎస్ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాళ్ల ధర్మారం గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత

మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ తన స్వగ్రామమైన జగిత్యాల మండలం గోపాలరావుపేట గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె స్వయంగా తన ఓటు వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలో నింపి,సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేశారు.అనంతరం దావ వసంత సురేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకోవడంతో పాటు, అర్హులైన వారు కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా తమ ఓటు వివరాలను సంబంధిత అధి కారులకు అందజేసి,ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



మంగేళలో రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

దేవాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి ..సర్పంచ్ బనక సతీష్

బీర్‌పూర్, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని మంగేళ గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మరియు ఇతర దేవాలయాల అభివృద్ధి, నిర్వహణ కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగించేందుకు నూతన దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ సర్పంచ్ బనుక సతీష్, ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఈ ఎన్నిక అత్యంత సామరస్యపూర్వకంగా సాగింది. నూతన కమిటీ ఛైర్మన్‌గా చుంచు నరేందర్, వైస్ ఛైర్మన్లుగా గుర్రం శ్రీనివాస్, గురునాథం నరేష్, ప్రధాన కార్యదర్శిగా దుంపేట మల్లేశం, కోశాధికారిగా బనుక నగేష్, మరియు సలహాదారులుగా రాస శంకర్, నారపాక శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు సర్పంచ్ బనుక సతీష్, ఉపసర్పంచ్ దగ్గుల వీరేశం మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాలయాల సర్వాంగీణ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో నూతన కమిటీ సమిష్టిగా కృషి చేస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గ్రామస్తులు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ ప్రజలందరి సహకారంతో దేవాలయాల అభివృద్ధికి, ధార్మిక కార్యక్రమాల విజయవంతానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గ సభ్యులు, వివిధ వార్డుల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ కులసంఘాల పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



31లోగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో 202728 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ (జె ఎన్ వి ఎస్ టి-2027) కు జిల్లాలోని అర్హులైన ఐదో తరగతి విద్యార్థులు జూలై 31, 2026లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ బుధవారంఒక ప్రకటనలో తెలిపారు.

జగిత్యాల వార్త



కరెంట్ బిల్లుల భారం పంచాయతీలపై వద్దు

జగిత్యాల సర్పంచుల డిమాండ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ నిధుల నుండి 15 శాతం మొత్తాన్ని కరెంట్ బిల్లుల చెల్లింపునకు మళ్లించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, కరెంట్ బిల్లుల కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక నిధులు విడుదల చేయాలని జగిత్యాల నియోజకవర్గ సర్పంచులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ,డ్రైనేజీల శుభ్రపరిచే పనులు,తాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ,దోమల నివారణ చర్యలు, చెత్త సేకరణ వంటి అత్యవసర కార్యక్రమాలను నిరంతరాయంగా చేపట్టాల్సి ఉందన్నారు. అయితే గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సాధారణ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో పాటు,గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు కూడా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటంతో గ్రామపంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో గ్రామపంచాయతీ సాధారణ నిధులలోని 15 శాతం మొత్తాన్ని కరెంట్ బిల్లుల చెల్లింపునకు మళ్లించడం వల్ల గ్రామాభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కాబట్టి కరెంట్ బిల్లుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రాంట్లు విడుదల చేయాలని, పంచాయతీ నిధులను కేవలం గ్రామాభివృద్ధి, పారిశుద్ధం,తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాలకే వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సర్పంచుల వినతిపై డీపీఓ మదన్ మోహన్ సానుకూలంగా స్పందిస్తూ,ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేందర్,సతీష్,గంగన్న,మహేష్,లక్ష్మి-రవి, రవి,కవిత-స్వామి రెడ్డి,ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల ఆర్టీసీ డిపోను సందర్శించిన కరీంనగర్ జోన్ ఈడీ పి. సోలమన్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..:

టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్ బుధవారం జగిత్యాల ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలోని వివిధ విభాగాల పనితీరును సమీక్షి ంచి, డిపో ఆర్థిక పరిస్థితులను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రయాణికులకు అందించే సౌకర్యాలను విస్తరించేందుకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం డిపో సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆర్టీసీ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలు, ఆశయాల సాధనకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని సూచించారు. అలాగే సంస్థ అభివృద్ధికి దోహదపడే పంచ సూత్రాలను సమర్థవంతంగా అమలు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కరీంనగర్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) భూపతి రెడ్డి, జగిత్యాల డిపో మేనేజర్ రమేశ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయ సిబ్బంది, జగిత్యాల డిపో అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



గోవు రోడ్డుపైనే ప్రసవం.....

మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్మన్.....

రోడ్లపై గోవులను వదిలేస్తే చర్యలు తీసుకుంటాం.....

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

రోడ్లపై గోవులను వదిలిపెడితే యజమానులపై చర్యలు తీసుకుంటామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)28వ వార్డ్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ఆధ్వర్యంలో పశువైద్యాధికారి రాజ్ కుమార్ పర్యవేక్షణలో గోవు ప్రసవం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని కొంతమంది గోవుల యజమానులు తమ ఆవులను రోడ్లపై వదిలివేస్తుండటంతో రోడ్లపైనే ప్రసవాలు జరగడం, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం వంటి సంఘటనలు జరుగుతున్నాయనీ తెలిపారు.ఇప్పటివరకు జమ్మికుంట మున్సిపాలిటీ, పశుసంవర్ధక శాఖ వెటర్నరీ వైద్యుల ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమంలో భాగంగా రోడ్లపై ఉన్న నాలుగు గోవులకు సురక్షి తంగా ప్రసవాలు నిర్వహించడం జరిగిందనీ ఆన్నారు.ఇలాంటి పరిస్థితులు ఎంతో బాధాకరమైనవనీ అందువల్ల గోవుల యజమానులందరూ 7 రోజులలోపు తమ ఆవులను తప్పనిసరిగా తీసుకెళ్లి సంరక్షి ంచుకోవాలని ఆదేశించారు. లేనిపక్షంలో రోడ్లపై గోవులను వదిలివేసే యజమానులపై మున్సిపల్ చట్టాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఓటర్... ఓటరు జాబితాను సరిచూసుకోవాలి

-- డాక్టర్ చిరుమిల్ల రాకేష్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎన్నికల సంఘం రూపొందించిన ఎస్ఐఆర్ ప్రక్రియ విధానాన్ని, ప్రతి ఓటర్... ఓటరు జాబితాను సరిచూసుకోవాలని హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి టిఎస్ మాజీ చైర్మన్, డాక్టర్ చిరుమిళ్ళ రాకేష్ అన్నారు. బుధవారం ఆయన హుజూరాబాద్ లో ఎస్ఆర్ఐ ప్రక్రియ తీరుతెన్నులపై నాయకులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హుజూరాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఓటు ఎంతో కీలకమని, ప్రతి అర్హులైన ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో నమోదైందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని అన్నారు. ఇప్పటి



వరకు అర్హులైన ప్రతి ఓటరికి సంబంధిత దరఖాస్తు ఫారాలు అందాయా లేదా అనే విషయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పరిశీలించాలని ఆయన సూచించారు. ఫారాలు అందని వారికి వెంటనే అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు వంటి అంశాల్లో ప్రజలకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని పార్టీ నాయకులను ఆదేశించారు. ప్రజలు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునే బాధ్యతను గుర్తించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటరు జాబితాలో తమ పేరు నమోదైందో లేదో ధృవీకరించుకోవాలని, నమోదు కాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర రావు, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్, కౌన్సిలర్ గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం రోజున భూమి పూజ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఎంపీడీవో రామ్మోహనచారి, ఎస్ఐ జగదీశ్వర్, ఏపీఎం రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని గ్రామ భవిష్యత్తు అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని, గ్రామ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగేందుకు ఈ భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎస్సై జగదీశ్వర్ మాట్లాడుతూ ఉల్లంపల్లి గ్రామం లోని ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కానవేని జితేందర్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు స్వరూప, ప్రభాకర్,సురేష్, ఇందిరా, మధు, రజిత, రజినీకాంత్, పంచాయితీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాణవేణి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసెస్మెంట్ టీం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (పల్లె దావకాన)కు నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసిస్మెంట్ టీం జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నాణ్యత ప్రమాణాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. మాచనపల్లి ఆయుష్య ఆరోగ్య



మందిరంలో ఏమేమి ఉన్నాయి మనం ఇచ్చిన మందులు సర్వీసెస్ గురించి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షి ంచారని జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. డిప్యూటీ డిహెచ్ఎంఒ డాక్టర్ ప్రభుదాస్ హుజురాబాద్ డివిజన్ లో ఉన్న అన్ని సబ్ సెంటర్లో జాతీయస్థాయి గుర్తింపు రావాలని కృషి చేస్తున్నట్లుగా నేషనల్ టీం వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో. నేషనల్ టీం ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి అస్సేసర్స్ డాక్టర్ జయేశ్.డాక్టర్ లక్షి ్మ, క్వాలిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సన జవేరియా , డాక్టర్ కార్తిక్ , డాక్టర్ మహోన్నత పటేల్, సి హెచ్ ఓ దిలీప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిపిఓ స్వామి,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, క్వాలిటీ నోడల్ అసిస్టెంట్ నాగరాజు, క్వాలిటీ యూనిట్ అఖిల్, సూపర్వైజర్ సదానందం , ఏఎన్ఎంలు సావిత్రి, శ్యామల, హెల్త్ అసిస్టెంట్ నరేందర్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని నవగ్రహాలకు,పోచమ్మతల్లికి జలాభిషేకం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందపురం గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామ ప్రజలు నవగ్రహాలకు, పోచమ్మ దేవాలయంలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి నిర్వహించి జలాభిషేకం చేశారు.వరుణ దేవుని కృపా కటాక్షం లేక రైతు సోదరులు అల్లాడుతున్న నేపథ్యంలో వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాలని వరుణ దేవున్నీ వేడుకున్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఇంటి నుండి బిందెలతో బయలుదేరి నీళ్లు తీసుకుని వచ్చి గ్రామ దేవతలకు నవగ్రహాలకు జలాభిషేకం చేయడంతో పాటు వర్షాలు పడి రైతులను ఆదుకునే వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ జలాభిషేకం చేశారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుండి ప్రతి మహిళ నీటితో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గోదారి కోంరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం..

రూ. 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ ..

మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్ యమన మానకొండూరు మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు అన్నారు. బుధవారం మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామంలో ఈజీఎస్, గ్రామ పంచాయతీ నిధులతో రూ. 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్




నిర్మాణానికి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బస్టాండ్ చౌరస్తా నుండి బీసీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణానికి భూమి పూజ చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని పలు అభివృద్ధి పనుల పై తీర్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రుద్రవరం పద్మా ప్రభాకర్, వార్డు సభ్యులు బొబ్బిలి రాజశేఖర్, గడమల్ల రేవన్, గుజ్జు ప్రభాకర్, జేరిపోతుల సతీష్, మహంకాళి కృష్ణవేణి, రుద్రవరం స్వరూప, సంబోజి జోష్న, పినమల్ల సరిత, ముష్కం రాజు, దేవాలయ చైర్మన్ విశ్వనాథ చారి, నాయకులు ఎనగంటి శ్రీకాంత్, గంప మొగిలి, మడ్డి రాకేష్, మునిగళ్ళ ప్రవీణ్, ఇల్లందుల రవి తదితరులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భాగస్వాములు కావాలి

మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నేతలు చురుకుగా భాగస్వాములు కావాలని మానకొండూరు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్ది, లక్షి ్మపూర్, పచ్చునూర్, దేవంపల్లి గ్రామాలలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని మార్కెట్ చైర్మన్ ఓదెలు, మండల అధ్యక్షుడు ద్యా వ శ్రీనివాస్ రెడ్డి సమక్షి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై, కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టాలని కోరారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై గ్రామాలలోని కాంగ్రెస్ నేతలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్షి ్మపూర్ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నేతలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.



మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలి

-- స్వేరో ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

సమాజంలో మహిళలు, బాలికలపై పెరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ఫోక్సో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్వేరో నాయకురాలు అకినపల్లి శిరీష డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో స్వేరో ఆధ్వర్యంలో బాలికలు ఫోక్సో నిందితులకు కఠిన శిక్షలు విధించాలని కోరుతూ ర్యాలీ



నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... 9 నెలల పసికందు నుంచి వృద్ధ మహిళల వరకు మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుండడం ఆందోళనకరమన్నారు. మహిళలు, మైనర్ బాలికలపై దారుణాలకు పాల్పడే నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు. ఫోక్సో కేసుల్లో నిందితులపై వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధిస్తే నేరాలకు అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళల భద్రతకు ప్రభుత్వం మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, బీసీ జేఏసీ అధ్యక్షుడు సందెల వెంకన్న, కౌన్సిలర్ గందె శ్రీనివాస్ రాధిక, మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర రావు, కేడీడీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, ప్రజా సంఘాల నాయకులు, బీసీ జేఏసీ కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, స్వేరో నాయకులు గడప రాజు, మేకల రవీందర్, దేవసాని ప్రియదర్శిని, ప్రవీణ్, క్రాంతి, సొల్లు బాబు, శోభ, ఎండి. బాబర్, ఎండి. ఫరీదా, వాగ్దేవి, అలాగే ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యువనేత పల్లె ప్రశాంత్ నియామకం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో యువతకు పెద్దపీట వేశారు. హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన చురుకైన యువ నాయకుడు పల్లె ప్రశాంత్‌ను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశంలో బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ రావు అధికారిక ప్రకటన చేశారు. పార్టీ బలోపేతంలో యువత భాగస్వామ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతోనే ప్రశాంత్‌కు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా పల్లె ప్రశాంత్ నియామకం పట్ల బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీరాం కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ జోన్ చీఫ్ ఇంచార్జులు దాగిల్ల దయానంద రావు, నిషాని రామచంద్రం, బోడపట్ల ఈశ్వర్ తదితరులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



మానేరు ఇసుకను స్థానిక ప్రజలకే అందుబాటులోకి తేవాలి..

బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి, కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈ సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ లు జమ్మికుంట డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిరోజుల క్రితం గాంధీ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మానేరు ఇసుకను స్థానిక జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలకు తక్కువ ధరకు, సులభంగా అందించాలని ఒక రోజు నిరసన దీక్ష చేపట్టిన, కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, స్థానిక ఎమ్మెల్యే కానీ, అధికారులు ఇంతవరకు స్పందించడం లేదని ఎద్దేవా చేశారు, తనుగుల, విలాసాగర్ లో దొరికే ఇసుకను ఇతర జిల్లాలకు తరలించి డబ్బులు దండుకుంటూ, జమ్మికుంట ప్రజలకు బ్లాక్ లో ఎనిమిది వేల రూపాయలు అధికంగా అమ్ముకుంటూ జమ్మికుంట ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే, అధికారులు వారంలోగా ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తేవాలని, లేనట్లయితే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాసకోటి గణేష్, కొరె రవిందర్, అప్పం మధు, గుర్రం పరుశురాం, అడువాల శ్రీధర్, కేస స్వరూప, ఆకుల తిరుపతి, పోచయ్య, తుర్పాటి శంకర్, ఉడుగుల మహేందర్, సమ్మిరెడ్డి, బొజ్జ శరత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



మాధన్నపేటలో భూముల రీసర్వే అవగాహన సదస్సు

కమలాపూర్: ప్రభాత వార్త.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం మాధన్నపేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాధన్నపేట గ్రామ సర్పంచ్ కత్తి రమేష్, అధ్యక్షత వహించారు.సదస్సులో భూముల రీసర్వే యొక్క ఉద్దేశ్యం, ప్రయోజనాలు, ప్రక్రియ గురించి రెవిన్యూ అధికారులు వివరించారు. రీసర్వే ద్వారా భూముల కొలతలు ఖచ్చితంగా నమోదవు



తాయని, భూ వివాదాలు తగ్గుతాయని, భూ భారతి పోర్టల్ లో రికార్డులు సరిగ్గా ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కత్తి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల మేలు కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తమ భూములకు సంబంధించిన పట్టా పాస్ బుక్, పాత పత్రాలు, ఆధార్ కార్డు తీసుకొని రీ సర్వే బృందానికి సహకరించాలని గ్రామస్తులకు సూచిం చారు.అధికారులు రైతుల అనుమానాలను నివృత్తి చేస్తూ, రీసర్వే సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి కూడా వివరించారు. భూమి హద్దులు, సర్వే నంబర్లు, విస్తీర్ణం వంటి వివరాలను సరిచూసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ రవి,డిప్యూటీ కలెక్టర్ తౌటం రోహిత్ నేత,మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం యూస్ని రాణి రవీందర్,తహసిల్దార్ సురేష్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని.....ఆలయాల్లో పూజలు....జలాభిషేకాలు.

వీణవంక, ప్రభాత వార్త:

వర్షాభావ పరిస్థితుల్లో వేసిన పంటలు నీరు లేక ఎండిపోతుండగా,నాట్లు వేయడానికి దినదినం బావుల్లో,బోర్లలో నీటి మట్టం తగ్గుతుండటంతో భగవంతుడే దిక్కని భావించిన మండలములోని బేతిగల్ గ్రామస్థులు బుధవారం గ్రామ సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య ల ఆధ్వర్యములో గ్రామములోనీ శివాలయం, ఆంజనేయ స్వామి,రామాలయం,బొడ్రాయి లకు జలాభిషేకం చేయించారు.అనంతరం వేద పండితుడు గ్రామస్థుల సమక్షంలో వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మడ్డి మహేష్,యువకులు ,మహిళలు ,పెద్దలు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



రోడ్లపై విచ్చలవిడిగా గోవులను వదిలేస్తే గోశాలకు తరలిస్తాం.....

గోవుల యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి...

కౌన్సిలర్ ఒగ్గు రమేష్...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గోవులను విచ్చలవిడిగా రోడ్లపై వదిలేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ అన్నారు.నిన్న రాత్రి 28వ వార్డులో ఒక ఆవు



రోడ్డుపై ప్రసవ వేదనతో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు సమాచారం అందించారు. వెంటనే కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ఘటనాస్థలికి చేరుకుని, మున్సిపాలిటీ సిబ్బందిని, పశువైద్య అధికారిని (వెటర్నరీ డాక్టర్) అక్కడికి రప్పించి ఆవుకు సురక్షి తంగా ప్రసవం జరిగేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ, గోవుల యజమానులు తమ పశువులను బాధ్యతగా సంరక్షి ంచాలని, రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయవద్దని సూచించారు. లేనిపక్షంలో సంబంధిత గోవులను గోశాలకు తరలించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రతతో పాటు పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో పేరు నమోదు అయిందో లేదు పరిశీలించుకోండి..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్ ఓటరు జాబితా సవరణ (ళీళి)ప్రక్రియలో ప్రతి ఓటు ఎంతో కీలకమని, ప్రతి అర్హులైన ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో నమోదైందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం హుజురాబాద్ నియోజవర్గ బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు నియోజ కవర్గ ఇన్‌చార్జి , టిఎస్ మాజీ చైర్మన్ డా .చిరుమిళ్ళ రాకేష్ పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అర్హులైన ప్రతి ఓటరికి సంబంధిత దరఖాస్తు ఫారాలు అందాయా లేదా అనే విషయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలని ఆయన సూచించారు. ఫారాలు అందని వారికి వెంటనే అందేలా చర్యలు తీసుకో వడంతో పాటు, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు వంటి అంశాల్లో ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పార్టీ శ్రేణులకు ఆదేశించారు. ప్రజలు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునే బాధ్యతను గుర్తించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటరు జాబితాలో తమ పేరు నమోదైందో లేదో ధృవీకరించుకోవాలని, నమోదు కాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచినట్లు డా.చిరుమళ్ళ.రాకేష్ లు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, తక్కలపల్లి రాజేశ్వరరావు, పింగళి రమేష్, గందె శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



బడ్జెట్‌లో మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించారు

టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ

జూలై 20న కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు



పెద్దపల్లి, ప్రభాతవార్త: బడ్జెట్‌లో మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించారు అని టీ ఎం కే ఎం కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ విమర్శించారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 202627 బడ్జెట్ లో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. గత 12 సంవత్సరాలుగా అమలవుతున్న ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ పథకానికి ఈ ఏడాది బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం వల్ల వేలాది మంది మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, లేదంటే చేప పిల్లల కొనుగోలుకు అవసరమైన నిధులను నేరుగా మత్స్య సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 20న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మత్స్యకారుల కుటుంబాలకు 20 లక్షల రూపాయల జీవిత బీమా, ఎక్స్ గ్రేషియా లాగూ చేయాలని, గత 10 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 986 కుటుంబాల బీమా నిధులను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిరి శ్రీకాంత్ మాట్లాడుతూ మత్స్యకారులకు 90 శాతం సబ్సిడీతో టూ వీలర్లు, ఫోర్ వీలర్లు అందించాలని, మహిళా సంఘాల రివాల్వింగ్ ఫండ్ ను 3 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోయిరి భాస్కర్, సేలూరి మదనయ్య, బోయిరి సారయ్య, కారి రాములు, బోయిరి రాజనర్సులు, బోయిరి రమేష్ పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా ఓటరు ఎన్యుమరేషన్ నమోదు

కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా ఓటరు ఎన్యుమరేషన్ నమోదు చేయవచ్చు అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను మీ సేవ కేంద్రాల్లో ఉచితంగా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం మీ సేవ కేంద్రాల్లో ఓటరు ఎన్యుమరేషన్ ఆన్లైన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేసే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ సేవకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు లేదా స్వయంగా దరఖాస్తు చేయలేని వారు తమ సమీపంలోని మీ సేవ కేంద్రం లేదా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) సహాయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఓటర్లు ఓటర్స్ పోర్టల్ ద్వారా కూడా ఇంటి నుంచే స్వయంగా ఎన్యుమరేషన్ సమర్పించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం పోర్టల్ లో మొబైల్ నంబర్ లేదా ఈపీఐసీ నంబర్ తో లాగిన్ అయి, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ - ఫిల్ ఎన్యుమరేషన్ ఫామ్ (ఈఎఫ్) ఎంపికను ఎంచుకుని, రాష్ట్రం, ఓటరు వివరాలు నమోదు చేయాలని సూచించారు. అనంతరం 2002 ప్రత్యేక ఓటరు జాబితాకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు తమ అసెంబ్లీ నియోజకవర్గం, పార్ట్ నంబర్, సీరియల్ నంబర్ వివరాలను నమోదు చేయాలని, ఒకవేళ 2002లో ఓటరుగా లేకపోతే పోర్టల్ లోని సెర్చ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ ఎస్ఐఆర్ సదుపాయం ద్వారా తల్లిదండ్రులు లేదా అర్హత కలిగిన సమీప బంధువుల 2002 ఎస్ఐఆర్ వివరాలను గుర్తించి నమోదు చేయవచ్చని వివరించారు. వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, మొబైల్ నంబర్ తదితర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఆన్లైన్లో సమర్పించాలని, ఆన్లైన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అక్నాలెడ్జ్ మెంట్ లేదా రిఫరెన్స్ నంబర్ ను భద్రపరచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు.

మరణించిన వారి స్మృతికి పచ్చని నివాళి

లచ్చయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో కలిసి మొక్క నాటిన సర్పంచ్

సుల్తానాబాద్,ప్రభాతవార్త:
మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన సందినేని లచ్చయ్య స్మృతిని చిరస్థాయిగా నిలిపే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మొక్కను నాటించారు. మరణించిన వారి జ్ఞాపకాలను పచ్చని ప్రకృతితో ముడిపెట్టే ఈ కార్యక్రమం గ్రామస్థులను భావోద్వేగానికి గురిచేసింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, "ఈ మొక్కను మీ నాన్నతో సమానంగా భావించి ప్రేమతో సంరక్షించాలి. అది ఎదిగి పెద్ద చెట్టుగా మారినప్పుడు ఆయన జ్ఞాపకం కూడా చిరకాలం నిలిచి ఉంటుంది" అని కుటుంబ సభ్యులకు



సూచించారు. ప్రతి కుటుంబం ఇలాంటి మంచి కార్యక్రమాలకు ముందుకు రావాలని, పర్యావరణ పరిరక్షణతో పాటు తమ ఆత్మీయుల జ్ఞాపకాలను కూడా సజీవంగా ఉంచవచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటమే కాకుండా, సమాజంలో సానుకూల సందేశాన్ని తీసుకెళ్తోందని పలువురు గ్రామస్థులు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు సభ్యులు మండల సదానందం, 3వ వార్డు సభ్యులు గాజుల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ కుడుదల కుమార్, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హరిపురంలో 5 లక్షల సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్

ఓదెల,ప్రభాతవార్త:
ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం(విబిజి రామ్ జి)లో భాగంగా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే గ్రామ పంచాయతీ ప్రధాన



లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులను దశల వారీగా చేపట్టి హరిపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడిఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్, బేరం రాజయ్య, మాకోటి ఓదెలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు రాకేష్, తుమ్మల లక్ష్మయ్య, తుమ్మల చంద్రయ్య, మడిపల్లి శంకర్, గుండేటి మల్లేష్, తుమ్మల కుమార్, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గట్టెపల్లి విద్యార్థులు

జిల్లా అథ్లెటిక్స్‌లో ప్రతిభ

సుల్తానాబాద్, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గట్టెపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జూలై 12న సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాలకు చెందిన హఫ్సా ఐమన్, జోయ, హర్షవర్ధన్ తమ ప్రతిభను చాటుతూ ఈ నెల 18న మెదక్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.



అన్నపూర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు విజయేందర్ రెడ్డి, పీడీ ప్రణయ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొం టూ, వారి కృషికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కూడా అభినందించారు.



వర్షాలు లేక.. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి

-వరి సాగులో అప్రమత్తంగా ఉండాలి

- వ్యవసాయ శాఖ కీలక సూచన

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, వేగంగా పడిపోతున్న భూగర్భ జలాల నేపథ్యంలో రైతులు పంటల సాగులో అప్రమత్తంగా వ్యవహరించాలని వ్యవసాయ శాఖ సూచించింది. నీటి లభ్యతపై అధిక ఆశలు పెట్టుకుని విస్తారంగా వరి సాగు చేయవద్దని అధికారులు హెచ్చరించారు.వ్యవసాయ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, గత ఏడాది జూలైతో పోల్చితే ప్రస్తుతం భూగర్భ జలాల మట్టం సుమారు 1.5 మీటర్ల మేర తగ్గింది. ప్రస్తుతం కూడా ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో జూలై చివరి నాటికి లేదా ఆగస్టు నెలలో మరో మీటరు వరకు తగ్గి, మొత్తం 2.5 మీటర్ల లోతుకు చేరే అవకాశం ఉందని భూగర్భ జలాల శాఖ అంచనా వేసింది.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాల ప్రకారం కూడా ఆగస్టు నెలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో రైతులు నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని తక్కువ విస్తీర్ణంలోనే, తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే వరి రకాలను సాగు చేయాలని సూచించారు. అలాగే, జూలై 30 తర్వాత నుంచి ఆగస్టు 15 వరకు పప్పుధాన్యాలు, నూనెగింజలు వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.పంటల ఎంపికకు ముందు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి, నీటి లభ్యతను బట్టి నిర్ణయం తీసుకోవాలని అధికారులు సూచించారు. ముందస్తు ప్రణాళికతో సాగు చేస్తే నష్టాలను తగ్గించుకుని మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఘనంగా మాజీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల మాజీ మండల అధ్యక్షుడు గోపగోని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను గంగారం గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈద సత్యనారాయణ రెడ్డి రేకుల రఘు కూస సతీష్ నేదురు రమేష్ ముస్కు శ్రీనివాస్ ఆవుల తిరుపతి ముస్కు డిగ్రీ తిరుపతి ముస్కే కుమార్ స్వామి కొనుకటి శ్రీకాంత్ చీర ఓదెలు అనుముల రాజు గొడుగు సతీష్ గుడ్ల సంపత్ ముస్కు కొండల్ రెడ్డి ఎంకే రహీం ఖాన్ రానవేనా రవి దామ రాజేశం మందమరి మల్లయ్య ముస్కే రాజ్ కుమార్ లఆధ్వర్యంలో జరిపించారు అనంతరం బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సారయ్య గౌడ్ ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులుఅధిరోహించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి స్థానిక సర్పంచ్ రేకుల జ్యోతి రఘు ఉప సర్పంచ్ మేడి అశోక్ గౌడ్ స్థానిక వార్డు సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలుమాజీసర్పంచులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

సబ్బితంలో భూ రీసర్వే ప్రత్యేక గ్రామ సభ

పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:
పెద్దపల్లి మండలం సబ్బితంలో నేడు భూ రీసర్వే ప్రత్యేక గ్రామ సభ నిర్వహించనున్నట్లు పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య తెలిపారు. నేడు ఉదయం 9 గంటలకు రెవెన్యూ బౌండరీస్, భూ భారతి, రీసర్వే నిర్వహించుట కొరకై సబ్బితం గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సభకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొంటారని తహసీల్దార్ రాజయ్య వివరించారు. సబ్బితం రెవెన్యూ గ్రామ రైతులు, ప్రజలు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తహసీల్దార్ రాజయ్య కోరారు.

ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గుచూపాలి

ఎడిఎ ప్రియదర్శిని

చొప్పదండి,ప్రభాతవార్త:

రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని ఏడిఏ ప్రియదర్శిని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోనికొలిమికుంట గ్రామంలో చొప్పదండి ఎ డి ఎ ప్రియదర్శిని గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినదని నీటి లభ్యత సరిపడా చూస్కుని వరి నాట్లు వేసుకోవాలని తెలిపారు. నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు పెసర,కంది, మొక్కజొన్న , కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు ప్రత్యామ్నాయంగా వేసుకోవాలని తెలిపారు.ప్రత్తి పంట జూలై 20వ



తేదీ వరకు, పెసర జూలై 31 వరకు, కంది ఆగస్ట్ వరకు పంట వేసుకునే వెసులుబాటు ఉంది కావున రైతులు అప్రమత్తంగా ఉండి ఆరుతడి పంటలు వేసుకుని లాభం పొందవచ్చని సూచించారు. బిందు, తుంపర సేద్యం ద్వార నీటిని సమర్థవంతంగా వాడుకోవాలని తెల్పారు. మండలంలోని కోలిమికుంట, చిట్యాల పల్లి, దేసాయిపెట్, రుక్మాపూర్ గ్రామాలలో వ్యవసాయ అధికారులు సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో చొప్పదండి ఏ డి ఎ ఎన్. ప్రియదర్శిని, ఎం ఎ ఒ మమత, ఎ ఇ ఒ లు రమ్య జ్యోత్స్న, భావన,కవిత, యోగేశ్వర్, అధికారులు, సర్పంచ్ కొలిమికుంట చొక్కల్ల తిరుపతి, చిట్యాలపల్లి సర్పంచ్ బి. లక్ష్మీ , రుక్మాపూర్ సర్పంచ్ కె. ప్రేమలత , దేశాయిపెట్ సర్పంచ్ వి. తిరుమల, ఉపసర్పంచ్ సాయి కిరణ్, పి. లక్ష్మణ్, కె. శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



శ్రీనివాస్ చారి కి జాతీయ కళారత్న అవార్డు

మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా ప్రధానం

గంగాధర,ప్రభాత వార్త :



గంగాధర మండలం రంగారావు పల్లె గ్రామానికి చెందిన ఇమ్మడోజు శ్రీనివాస్ చారి గత 28 సంవత్సరాల నుండి బ్రహ్మంగారి నాట్య కళామండలి లో కళాకారుడిగా గురుబ్రహ్మ గ ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. జన సాహిత్య అకాడమీ రాష్ట్ర చైర్మన్ పాముల రమణ గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాకారులను గుర్తించి జాతీయ కళా రత్న అవార్డు ఎంపిక చేసి తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా సుందరయ్య కళ భవన్లో జాతీయ కళా రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డును ప్రధానం చేసిన జన సాహిత్య అకాడమీ రాష్ట్ర చైర్మన్ పాముల రమణకు కళా రత్న అవార్డు గ్రహీత శ్రీనివాస్ చారి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ప్రజలు,యువకులు అభినందనలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జిల్లా కార్యదర్శి రామకిషన్



చొప్పదండి,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కార్యదర్శి ఉప్పు రామకిషన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారంచొప్పదండి భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కార్యక్రమ ముఖ్య అతిథి ఉప్పు రామకిషన్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి కమిటీల పనితీరు, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంతో పాటు చొప్పదండి పట్టణంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగింది.ఈ సమావేశంలో 8 వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13 వ వార్డు కౌన్సిలర్ జిట్టామంగ కుమార్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్య నారాయణ, జిల్లా ఎండోమెంట్ కో కన్వీనర్ వడ్లూరి సుధాకర్, పట్టణ మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్టా కుమార్,చల్లా అనూష్, జిల్లా బీజేపీ నాయకులు సంగ నరేష్, మంచిగట్ల మల్లేష్ ,గుర్రం సమరసింహారెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు సిరిపురం గంగారాం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరుగొండ తిరుపతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికల రమాదేవి ,కిసాన్ మోర్చా అధ్యక్షులు కళ్లెం మనీష్ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గంగు సంపత్, పట్టణ కార్యదర్శి అర్రవెల్లి శ్రీనివాస్ ,పొన్నం రజిత,పెంచికల అజయ్ ,ఆదిత్య పార్టీ సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, బూత్ అధ్యక్షులు, మోర్చా అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్‌చార్జీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాణాంతక పారాక్వాట్ గడ్డి మందుకు దేశవ్యాప్తంగా నిషేధం

గెజిట్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

ప్రాణాంతక గడ్డి మందును బ్యాన్ చేయాలని

పల్లె నుండి ఢిల్లీ వరకు గళమెత్తిన వైద్యుడు మర్రి మహేష్ రెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త



ప్రజలు, రైతులు, భూస్వార తోపాటు నేల జీవరాసులకు అత్యంత ప్రాణాంతకరామైన పారా క్వాట్ గడ్డి మందులను నిషేధించాలని మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి చేపట్టిన నిరంతర పోరాటానికి ఫలితం దక్కింది, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గడ్డి మందు పారాక్వాట్ ను దేశవ్యాప్తంగా నిషేధిస్తూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేసింది, అత్యంత ప్రమాదకరమైన ఈ గడ్డి మందును నిషేధించాలని ఆరు నెల క్రితం మహేష్ రెడ్డి సొంత గ్రామమైన ముత్యంపేట నుండి రైతులు, యువజన సంఘాలు, మేధావులు, ప్రజా ప్రతినిధులతో చైతన్యపరిచి భూసారం తో పాటు రైతుల ఆరోగ్యం రక్షణ ధ్యేయంగా మహేష్ రెడ్డి అలుపెరుగని కృషి చేశారు, ఈ గడ్డి మందు వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ దీని బారి నుండి రైతులు, ప్రజలను రక్షి ంచాలని అనేక అవగాహన సదస్సులు నిర్వహించి ప్రభుత్వాలకు విన్నవించారు, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా మహేష్ రెడ్డి విషపూరిత గడ్డి మందు నుండి రైతులను ప్రజలను రక్షి ంచాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ మంత్రులతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు, దీంతో మహేష్ రెడ్డి చేపట్టిన పోరాటానికి స్పందించిన తెలంగాణ రాష్ట్ర సర్కారు అసెంబ్లీలో పారా క్వార్ట్ మందు పై ఆరు నెలల పాటు నిషేధం కూడా ప్రకటించింది, ఈ మందు పై రైతులు ప్రజలు వివిధ సామాజిక సంస్థలు వైద్యులు కూడా నిషేధం చేయాల్సిందేనని డిమాండ్ రావడంతో, తాజాగా కేంద్ర ప్రభుత్వం దీనిపై తీవ్రంగా పరిగణించింది, ఈ మేరకు బ్యాన్ చేస్తూ ఆదేశాలు రావడం మహేష్ రెడ్డి కృషి ఫలితానికి విజయంగా ఆనందం వ్యక్తం చేశారు, తన పోరాటానికి ఫలితం లభించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా వైద్యులు మహేష్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల యావత్ దేశంలోని రైతులు ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తాము చేపట్టిన ఆందోళనలపై తీవ్రంగా స్పందించి నిషేధం విధించిన కేంద్ర ప్రభుత్వానికి, సహకరించిన ప్రజా ప్రతినిధులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

పలు కుటుంబాలను పరమర్శించిన విండో చైర్మన్

రామడుగు. ప్రభాతవార్త :

మండలంలోని రామచంద్రపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చాడ శేఖర్ రెడ్డి నాన్న చాడ కిష్టారెడ్డి అనారోగ్యంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన రామడుగు సింగిల్ విండో చైర్మన్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరా రావు బుధవారం నాడు ఆసుపత్రి కి వెళ్లి వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు.అనంతరం గోపాల్ రావు పేట మాజీ సర్పంచ్ నేరెళ్ళ ఆంజనేయులు మేనల్లుడు కోడూరి శివ ఇటీవలే మరణించగా కరీంనగర్ లోని వారి నివాసనికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను, వన్నారం గ్రామానికి చెందిన పొన్నాల అంజయ్య కాలు విరగగా ఆసుపత్రి కి వెళ్లి వారిని పరామర్శించారు. వారి వెంట పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు మార్కొండ కిష్టారెడ్డి, తౌటు మురళి, మాజీ సర్పంచ్ చాడ శేఖర్ రెడ్డి,నాయకులు నాగి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల లో విద్యుత్ ఉద్యోగుల నిరసన

మల్యాల /ప్రభాతవార్త యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్ మరియు యాష్ హ్యాండ్లింగ్ విభాగాల నిర్వహణను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ బుధవారం మల్యాల విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు, విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా ఉద్యోగుల జేఏసీ నాయకులు మాట్లాడుతూ, లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో కీలకమైన విభాగాలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగుల హక్కులకు, సంస్థ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ టెండర్ల ప్రక్రియను ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు, కార్యక్రమంలో టీజీ ఎన్ పీడీసీఎల్ జేఏసీ జనరల్ సెక్రటరీ రాంజీ నాయక్, మల్యాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మహేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ దయానంద్, సబ్ ఇంజనీర్లు జగదీశ్, గంగరాజు సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు,

మొక్కజొన్న సాగుపై శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

మల్యాల / ప్రభాత వార్త

మల్యాల మండలంలోని నూకపల్లి , మల్యాల,మద్దుట్ల గ్రామలలో బుధవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర, కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. విజయ్ భాస్కర్ స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి పత్తి, వరి నర్సరీ మొక్కజొన్న విత్తిన పొలాలలో క్షేత్ర సందర్శన జరిపి రైతులకు సాగు మెలకువలపై సూచనలను అందజేశారు, అంతేకాకుండా ఎల్ నినో ప్రభావ పరిస్థితుల్లో రైతులు ఆరు తడి పంటలను,చిరుధాన్యాలు కూరగాయ పంటలు సాగు చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏ ఈ ఓ శ్రీనివాస్, మద్దుట్ల సర్పంచ్ సంకుర్తి తిరుపతి తోపాటు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్వేములవాడలో

కుల సంఘాల భవన స్థలాలను పరిశీలించిన ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంజూరైన బీసీ భవన్,అంబేద్కర్ భవన్, క్రిస్టియన్ భవన్, ఎస్టీ భవన్,నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వేములవాడ పట్టణంలో ఆయా భవనాల నిర్మాణానికి స్థలాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.. నాలుగు భవనాలకు ఒక్కో భవనానికి 1 కోటి 30 లక్షలు మంజూరు కేటాయించగ టెండర్లు కూడా పూర్తి కావడం జరిగింది.. భవన నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.. సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడేలా నాణ్యమైన సౌకర్యాలతో ఈ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు.అనంతరం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ,తిప్పాపూర్‌లో నిర్మాణంలో ఉన్న మూడో బ్రిడ్జి పనులను విప్ పరిశీలించారు. ప్రస్తుతం పనులు తుది దశకు



చేరుకున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బ్రిడ్జి అందుబాటులోకి వస్తే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు.అదేవిధంగా తిప్పాపూర్ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు సులభంగా చేరుకునేందుకు సర్వీస్ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు..వేములవాడ పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అభివృద్ధి పనిని స్వయంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తో పాటు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్ విజయవంతానికి కౌన్సిలర్లు సహకరించాలి

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుపారదర్శకంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై మున్సిపల్ లో ప్రత్యేక సమావేశం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేసేందుకు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. బుధవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ సంయుక్త ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమ అమలు తీరు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించి, పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక కార్యక్రమం సాగుతోందని పేర్కొన్నారు. వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు , బూత్ స్థాయి ఏజెంట్లుకు స్థానిక కౌన్సిలర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడిని ఓటరుగా నమోదు చేయించేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు



సమన్వయంతో, బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ.. వార్డుల వారీగా ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ విజయవంతానికి వార్డు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక లేదా ఇతర సమస్యలను వెంటనే పైఅధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తహసీల్దార్ జయంత్ కుమార్ మాట్లాడుతూ.. బీఎల్వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమ విశిష్టతపై పూర్తి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తప్పుల సవరణ, చిరునామాల మార్పుతో పాటు మరణించిన వారి వివరాల తొలగింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారానే ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించడం సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్ శ్రీధర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శ్రీధర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ

చందుర్తి / ప్రభాతవార్త

చెల్మడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను చందుర్తి మండల కేంద్రంలో ఆటో కార్మికులకు ఐదు లక్షల హెల్త్ కార్డుతో పాటు ఇన్సూరెన్స్ కార్డులను ఆటో యూనియన్ అధ్యక్షులు బత్తుల కమలాకర్ బుధవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా బత్తుల కమలాకర్ మాట్లాడుతూ.... ఆటో కార్మికులకు నెలకు 12 వేల ఆర్థిక సహాయం హామీని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు, ఆటో కార్మికులు ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని, దీంతో ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు,ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు అండగా నిలిచిన హెల్త్ కార్డులు అందించినందుకు చల్మడ లక్ష్మీనరసింహారావు చారిటబుల్ ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, జిల్లా ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఉమార్, ముఖ్య సలహాదారులు సుంకపాక దేవరాజు, ఆటో కార్మికులు తిప్పని ప్రభాకర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



రిసోర్స్ పార్కును పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సిరిసిల్లాను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి కోరారు. మున్సిపల్ ఆధ్వర్యంలో స్థానిక పారిశుద్ధ్య విభాగంరిసోర్స్ పార్కును పాలకవర్గ సభ్యులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్త సేకరణ, విండో, వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలతో పాటు మిశ్రమ చెత్త రీసైక్లింగ్ యంత్రాల పనితీరును ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చెత్తను డంపింగ్ యార్డులకే పరిమితం చేయకుండా, దానిని పునర్వినియోగించి ఆదాయం పొందేలా మున్సిపాలిటీ చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని, విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతల ఆవశ్యకతపై పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేసి, పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, ఈశ్రీ గ్రీన్ వర్క్ ఫౌండేషన్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ



వేములవాడ టౌన్, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందించడం వల్ల వారిపై భారం తగ్గుతోందని పేర్కొన్నారు

ఎన్గల్ ప్రభుత్వ పాఠశాలకు గ్రిల్స్ విరాళం

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం



మోకిడే అంజయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు అనిల్ కుమార్,ప్రవీణ్ కుమార్ లు రూపాయలు 20,000 విలువైన ఇనుప గ్రిల్స్ ను పాఠశాలకు బుధవారం బిగించారు, పాఠశాలకు కోతుల బెడద లేకుండా బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్ కి వీటిని అమర్చారు, పాఠశాలకు గ్రిల్స్ విరాళంగా అందజేసిన వారిని ప్రధానోపాధ్యాయులు వంగ తిరుపతి, ఉపాధ్యాయులు అభినందించారు.

మర్రిగడ్డ సర్పంచ్ కు డబ్బులు చెల్లించాలని నకిలీ ఫోన్ కాల్స్

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ సర్పంచి దూది మనిషా శ్రీనివాసరెడ్డి కి నకిలీ ఫోన్ కాల్స్ వచ్చాయి, మీరు బకాయి తీసుకున్న డబ్బులు చెల్లించాలి అంటూ 8985982825 నెంబర్ నుండి తరచూ ఫోన్ కాల్స్ రావడంతో సర్పంచి చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, మీరు డబ్బులు ఇవ్వాలని బెదిరింపు కాల్స్ రావడంతో సైబర్ క్రైమ్ తో పాటు చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, నకిలీ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ రమేష్ కోరారు.

మంథని వార్త

భట్టి విక్రమార్క వాస్తవాలు మాట్లాడాలి

సింగరేణి ని కాపాడింది బిజెపి పార్టీ నే

చంద్రపట్ల సునీల్‌రెడ్డి

మంథని ప్రభాతవార్త:



సింగరేణి భవిష్యత్తు కార్మికుల సంక్షేమం, మంథని అభివృద్ధే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన సింగరేణి భరోసా యాత్ర ప్రజల్లో కొత్త ఆశలను నింపిందని సింగరేణిని కాపాడింది బిజెపి పార్టీని బిజెపి రాష్ట్ర కార్యవర్గలు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని రామ్ రెడ్డి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్న ఈ యాత్ర సింగరేణి కార్మికులు, మంథని ప్రజల్లో భరోసా కల్పించిందన్నారు.మంథని ప్రాంతానికి బొగ్గు, గోదావరి జలాలు, ఇసుక వంటి అపార సహజ వనరులు ఉన్నప్పటికీ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు లేక అభివృద్ధిలో వెనుకబడిపోయిందన్నారు. కాళేశ్వరం, సింగరేణి వంటి కీలక వనరులు మంథనితో ముడిపడి ఉన్నప్పటికీ స్థానిక యువతకు ఆశించిన స్థాయిలో ఉద్యోగాలు లభించలేదని తెలిపారు.మంథని నుంచి మంత్రులు, స్పీకర్లు, దేశ ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన నాయకులు ఉన్నప్పటికీ మంథని అభివృద్ధిలో ఆశించిన పురోగతి కనిపించలేదని విమర్శించారు. ఇంతటి రాజకీయ ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ మంథని అభివృద్ధికి నోచుకోకపోవడం దురదృష్టకరమని ఎద్దేవా చేశారు.ఒకప్పుడు లక్షా నలభై వేల నుంచి లక్షా యాభై వేల మంది ఉద్యోగులు పనిచేసిన సింగరేణిలో ప్రస్తుతం సుమారు 35 వేల మంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలే కారణమని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉన్నప్పటికీ సింగరేణిని బలోపేతం చేయకుండా ఆదాయ వనరుగా మాత్రమే ఉపయోగించుకున్నారని విమర్శించారు. జెన్‌కో సహా ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సింగరేణిపై ఆర్థిక భారం పెరిగి కార్మికుల జీతాలు, ఇంక్రిమెంట్లు, బోనస్‌లపై ప్రభావం పడిందన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2013 తర్వాత జరిగిన పరిణామాలను గుర్తు చేసుకుని మాట్లాడాలని సూచించారు. 201314లో వెలుగులోకి వచ్చిన బొగ్గు గనుల కేటాయింపుల కుంభకోణం అనంతరం సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని పాత కేటాయింపులను రద్దు చేసి, బొగ్గు గనుల కేటాయింపులు వేలం విధానం ద్వారానే జరగాలని ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు.అలాంటి పరిస్థితుల్లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల బ్లాక్-2ను ఎలాంటి ప్రైవేట్ టెండర్లు లేకుండా నేరుగా సింగరేణికి కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. మంథని బీజేపీ నాయకుల విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి ఈ అంశాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లి సింగరేణికి కేటాయింపు జరిగేలా కీలక పాత్ర పోషించారని తెలిపారు.తాడిచెర్ల బ్లాక్-2 కేటాయింపుతో మైనింగ్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పడి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. మంథని రామగుండం, భూపాలపల్లి, మంచిర్యాల తరహాలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం ఈ నిర్ణయంతో ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, సిలివేరి సతీష్, లక్ష్మణ్, అశోక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త



రామగుండం3 ఏరియా లోని ఓసీపీ2 ఉపరితల గని నందు ప్రాజెక్ట్ ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ రామగుండం2 ఏరియా ఇంజినీర్ గా బదిలీ పై వెళ్తున్న యం.వి.ఎన్.ఎ.చంద్రశేఖర్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ , అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, తో పాటు వివిధ విభాగాల అధిపతులు బుధవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఏరియా ఇంజనీర్ దూప్ సింగ్, బాలరాజు, శ్రీకాంత్, విభాగాధిపతులు రాజా రెడ్డి, ఐలయ్య, రవి చరణ్, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, పాపయ్య , ఆసిఫ్ యాసిన్, వంశీధర్, ప్రవీణ్, మేఘన తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 17 నుండి 21 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

సిడిపిఓ పుష్పలత

మంథని ప్రభాతవార్త:

అంగన్వాడి టీచర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఈనెల 17 నుండి 21 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందని మంథని సిడిపిఓ పుష్పలత తెలిపారు. పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్పూర్, రామగిరి మండలాల్లోని నోటిఫికేషన్లు చూపిన ఖాళీలకు గాను 1,285 దరఖాస్తులు ఆన్లైన్లో వచ్చాయని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి 21 వరకు దరఖాస్తు దారుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. దీనిలో భాగంగా ముత్తారం మండలం అభ్యర్థులు 17వ తేదీ, రామగిరి మండలం అభ్యర్థులు 18వ తేదీ, 19, 20 తేదీలలో మంథని మండలం అభ్యర్థులు, 21వ తేది కమాన్పూర్ మండలం అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. 19వ తేదీ ఆదివారం కూడా సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఆఫీసు సమయంలో ఐసిడిఎస్ కార్యాలయం లో సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె తెలిపారు.

ప్రతి ఇంటా వర్షపు నీటి సంరక్షణ చేపట్టాలి

మంథని ప్రభాతవార్త:

భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల్ సంచయ్ జన భాగీదారి (జెఎస్జెబి) 3.0 కార్యక్రమములో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథా నివారణమ భాగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేసుకుని భావితరాలకు నీటి భద్రత కల్పించాలని అన్నారు.అలాగే మంచి నీటిని వృథా చేయకుండా కుళాయిలకు ఆన్ అఫ్ బట్టన్ పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా మడేలేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు

రామగిరి ప్రభాతవార్త

రజకుల ఆరాధ్య దైవం మడలేశ్వర స్వామి సీతాల దేవి ఉత్సవాలు రజకులు పున్నం సమ్మయ్య, బండి మొండయ్య ఆధ్వర్యంలో రామగిరి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రజకుల దైవం ఈశ్వర అంశ అయిన మడేలేశ్వర స్వామికి ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఉత్సవాలు నిర్వహించి వన భోజనాలు నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు. అలాగే 11వ శతాబ్దం భక్తి ఉద్యమాల సమయంలో కఠోరమైన తపస్సు చేసి ఆ మహా శివుడి ఆశీస్సులు పొంది శివుడి భక్తులలో ప్రథమ భక్తుడిగా పేరుగాంచిన గొప్ప వ్యక్తి మడేలేశ్వర స్వామి రజక జాతికి సంబంధించిన శివ భక్తుడిగా రజక జాతి మడేలేశ్వర స్వామిగా.. దేశవ్యాప్తంగా పూజలు అందుకుంటున్న స్వామి వారు మడలేశ్వర స్వామి అని ఆ మడేలేశ్వర స్వామి యొక్క ఆశీస్సులు ప్రతి ఒకరిపై ఉండాలని రాబోయే రోజుల్లో మడేలేశ్వర స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఉన్నతమైన స్థానాల్లో ప్రతి ఒక్క రజక బిడ్డ ఉండే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగెల్లి సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మదాసీ శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రాయమల్లు,పెదపల్లి జిల్లా రజక విద్యార్థి విభాగం అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు దర్మల రాజయ్య, సెంటినరీ కాలనీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, రాంనగర్ వార్డు సభ్యులు పొన్నం మణి దురిసెట్టి రవి,చెలికట్ల మల్లేష్, కొదురుపాక భీమయ్య,ఉల్లంగుల రాజయ్య, కుదురుపాక సాయి, కొల్లూరి రాములు, కొడిపాక ఐలయ్య, జంగపల్లి శ్రీనివాస్, బిస్కెట్ రాజు, అలువాల రాజు, పెనుగొండ శంకర్, , కొత్తపల్లి సంపత్, పెనుగొండ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



బోయిని పేట ప్రజల చిరకాల కోరిక తీర్చిన మంత్రి శ్రీధర్ బాబు

సీసీ రోడ్డు నిర్మాణం పట్ల కృతజ్ఞతలు

మంథని ప్రభాతవార్త:

ఎన్నో ఏండ్ల నుండి గుంతల రోడ్డుతో ఇబ్బంది పడ్డ బోయిన్ పేట్ కు వెళ్లే ప్రధాన రహదారి 18 ఫీట్ల సీసీ రోడ్డును ఆడిగిన వెంటనే మంజూరు చేసి రోడ్డు నిర్మాణం చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు బోయిని పేట కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి కృతజ్ఞతలు తెలిపారు. బోయిని పేట ప్రజల చిరకాల కోరికను అడిగిన వెంటనే రోడ్డును నాగులమ్మ గుడి నుండి లక్ష్మి దేవర గుడి టర్నింగ్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో కూడిన 15 ఫీట్ల సీసీ రోడ్డును మంజూరు చేసారని ఆమె తెలిపారు. అదేవిధంగా రోడ్డు నిర్మాణానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మనోహర్, ఏ ఈ మోనిక లకు బోయిన్ పేట్ ప్రజల పక్షాన ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



కఠోర దీక్షతో సాధన చేస్తేనే సాధించనిదంటూ ఏది ఉండదు

ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి ప్రభాతవార్త యువకుల్లో నేర్చుకోవాలనే తపన ఉండాలని, కఠోర దీక్షతో సాధన చేస్తే సాధించలేనిదంటూ ఏది ఉండదని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ అన్నారు. వికసిత్ భారత్లో లో భాగంగా మై భారత్ పెద్దపల్లి, వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని, అంతర్గాం బ్లాక్ ల ముగింపు కార్యక్రమం బుధవారం మంథని జేఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఉమ్మడి జిల్లా డివైఏ గోలి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ హాజరై ప్రసంగించారు. యుక్త వయస్సులోనే ఫిటెనెస్ పెంచుకోవాన్నారు. వయస్సు దాటిన తరువాత కోట్లాది రూపాయలు సంపాదించి, హెచ్చించినా ఆరోగ్యాన్ని కొనలేమనే వాస్తవాన్ని తెలుసుకోవాన్నారు. ఇతరులతో పోల్చుకోకుండా క్రీడలను నిత్యం సాధన చేయాలన్నారు. చెడును, అనవసరాలను వదిలేసి సన్మార్గంలో నడిచేలా రూపకల్పన చేసుకోవాలన్నారు. డివైఏ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువజన సంఘాలను బలోపేత చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసి, మైభారత్ కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధాన చేయనున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్, సతీష్, యువజన సంఘాల నాయకులు మహేష్, ఇర్ఫాన్, శేఖర్ ,సాగర్, లక్ష్మణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



గోపులపూర్ త్రినేత్ర శివమాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవక ఎన్నిక

. బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండలం గోపులపూర్ గ్రామ మాల కులస్థుల త్రినేత్ర శివమాల సంక్షేమ సంఘం కార్యవర్గం (రిజిస్ట్రేషన్ నెంబర్ 865) మాల కులస్తుల సభ్యుల సమక్షంలో వారి అంగీకారం తో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు గా కండ్లె అంజి ఉపాధ్యక్షులు గా మెరుగు నారాయణ ప్రధాన కార్యదర్శి గా కండ్లె హన్మంతు కోశాధికారిగా నక్క తిరుపతి కార్యదర్శి గా గుమ్మడి లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వారికి మాజీ కార్యవర్గ సభ్యులు, కుల సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు గోపులపూర్ గ్రామ పంచాయతీ



కార్యవర్గ సభ్యులు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కండ్లే మదన్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నూతన కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన సభ్యులు గత 4 సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న పనులు అన్ని పూర్తి చేస్తాం అని వారు కుల సభ్యుల కు హామీ ఇవ్వడం జరిగింది.

అయితిపల్లిలో మంచినీటి సమస్యకు పరిష్కారం

పెగడపల్లి , ప్రభాతవార్త:

మండలంలోని అయితిపల్లి గ్రామ 5వ వార్డులో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో రూ.2 లక్షల వ్యయంతో బోరుబావి త్రవ్వించి పంపుసెట్ ఏర్పాటు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న మంచినీటి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల అంజమ్మ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి మంజుల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి, నాయకులు పుసాల తిరుపతి, తడగొండ రాజు, మూల రాంరెడ్డి, తడగొండ తిరుపతి,



పలుమారు ఆంజనేయులు, బొమ్మగోని జితేందర్, ఎం.డి. రజాక్, బొజ్జం భూమయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

తొలగించని సూచిక బోర్డు

వాహనదారులకు తప్పని తిప్పలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేసిన తప్పుడు సూచిక బోర్డు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారిపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, తప్పుదోవ చూపుతున్న సూచిక బోర్డు కారణంగా ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నట్లు తెలిపారు.సుమారు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ సూచిక బోర్డులో దిశలకు సంబంధించిన వివరాలు తప్పుగా ఉండటంతో కొత్తగా వచ్చే వాహనదారులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తప్పుదు సూచిక బోర్డును వెంటనే తొలగించి, సరైన సమాచారంతో కొత్త సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని స్థానికులు,



వాహనదారులు పలుమార్లు కోరినా స్పందన లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తప్పుదు సూచిక బోర్డును తొలగించి, సరైన దిశా నిర్దేశాలతో కూడిన కొత్త రహదారి సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థి దశలో విద్య ఎంత ముఖ్యమో, శారీరక, మానసిక ఆరోగ్యం కూడా అంతే కీలకమని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ రెండూ సమతుల్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు తమ లక్ష్యాలను విజయవంతంగా సాధించగలరని పేర్కొన్నారు.బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో విద్యార్థినుల ఆరోగ్యం, విద్య, ఉజ్వల భవిష్యత్తుపై ప్రత్యేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. చదువులో ఒత్తిడిని అధిగమించే మార్గాలు, జ్ఞాపకశక్తి పెంపు, కౌమార దశలో వచ్చే శారీరక మార్పులు, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత వంటి అంశాలను సరళంగా వివరించారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి అధ్యక్షులు బొమ్మెన కుమార్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వీ సర్వ్ అనే నినాదంతో సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రగతి, మౌలిక వసతుల కల్పన కోసం లయన్స్ క్లబ్ నిరంతరం సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి నట్ట సురేష్, పాస్ట్ ప్రెసిడెంట్ ముసుకు కరుణాకర్ రెడ్డి, పాస్ట్ కార్యదర్శి సాయిని నరహరి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ భానుప్రియ, శైలజ, క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయురాల్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన 1999596 మిత్రబృందం

ఎండపల్లి ప్రభాతవార్త

199596 మిత్రబృందానికి చెందిన మిత్రుడు కోమటిపల్లి అశోక్ (కొత్తపేట) మృతి చెందడం తమను తీవ్రంగా కలచివేసిందని మిత్రబృందం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మిత్రబృందం తరఫున అశోక్ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సభ్యులు కలిసి రూ.63,000 ఆర్థిక సహాయాన్ని సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. గత 30 ఏళ్ల క్రితం పదవ తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు, ఇప్పుడు మిత్రుడు లేకపోయినా ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. బ్రహ్మానందం, బి. రవీందర్, ఎస్. సంతోష్ కుమార్, టీ. రాజేశం, ఎండి. రఫీక్, కే. గంగాధర్, ఏం. కౌశిక్ కుమార్, సీహెచ్. రాజమోళి, పి. రవీందర్, జి. నగేష్ పాల్గొని అశోక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.



ధర్మపురి వార్త

వార్డు సభ్యుల ఫోరం జిల్లా ఇంచార్జిగా షేక్ హైదర్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలం బతికేపల్లి గ్రామానికి చెందిన షేక్ హైదర్ షకీల్ ను వార్డు సభ్యుల ఫోరం జగిత్యాల జిల్లా ఇంచార్జిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి హన్మకొండలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా షేక్ హైదర్ మాట్లాడుతూ, జిల్లాలోని వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణతో పాటు ఫోరంను జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

భూ భారతి అవగాహన గ్రామసభలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలో భూ భారతి భూ సర్వే కార్యక్రమంలో భాగంగా రీ సర్వేపై అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నిజాముద్దీన్ తెలిపారు. జూలై 16న ల్యాగలమర్రి , జూలై 18న నర్సింహునిపేట , జూలై 22న కీచులాటపల్లి, వెంగళాయిపేట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సంబంధిత గ్రామాల భూ యజమానులు, రైతులు తప్పనిసరిగా హాజరై రీ సర్వేపై పూర్తి అవగాహన పొందాలని తహసీల్దార్ సూచించారు.

గిరిజన కమ్యూనిటీ భవనానికి స్థలం మంజూరు చేయాలని వినతి

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఏడుమోటాలపల్లి తండాలో గిరిజన కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ గిరిజన బంజారా ప్రతినిధులు తహసీల్దార్ సయ్యద్ నిజాముద్దీన్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. వినతిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత బంజారా సేవా సంఘం యువజన జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నగావత్ జీవన్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగావత్ తిరుపతి నాయక్, వార్డు సభ్యుడు నగావత్ లక్ష్మణ్ నాయక్, గిరిజన బంజారా పెద్దలు పాల్గొన్నారు.

లంపి వ్యాధి నివారణకు టీకాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని తిరుమలాపురం, నర్రగదమునిపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లంపి చర్మ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150కు పైగా ఆవులు, ఎద్దు, లేగదూడలకు ముందస్తు జాగ్రత్త చర్యగా లంపి చర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సదర్భంగా పశు వైద్యాధికారి రవీందర్ మాట్లాడుతూ, మరో రెండు రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. మండలంలోని గొర్రెలు, మేకల పెంపకదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపుర్ ,రాగదమునిపల్లి సర్పంచ్ లు కాశ అంజలి గంగాధర్,జెల్ల అఖిల అనిల్ , పశువైద్య సిబ్బంది గంగాధర్, రాజశ్రీ, రవీందర్, నర్సయ్య, రమేష్, రాజారామ్ పాల్గొన్నారు .

గుడిసెవాసుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గుడిసెవాసుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, గుడిసెవాసుల సర్వేపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాల సర్వేను గెజిటెడ్ అధికారుల ద్వారా వేగవంతంగా పూర్తి చేసి, రేపటిలోపు పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. టార్పాలిన్ కవర్ల కింద నివసిస్తున్న అత్యంత నిరుపేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా సర్వేలో మిగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షిస్తూ తొలి విడతలో బేస్‌మెంట్ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గోడల నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఆగస్టు 15వ తేదీలోగా, పైకప్పు పూర్తయిన ఇళ్లను ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఎల్1 జాబితాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పరిపాలన అనుమతి ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఎల్3 జాబితాలోని ఆర్‌సీసీ డాబా గల ఇళ్ల వివరాలను సర్వే చేసి ఆన్‌లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు సంచాలకులు రాజేశ్వర్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వన మహోత్సవ లక్ష్యాన్ని సంబంధిత శాఖలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లాలో కేటాయించిన వనమహోత్సవ లక్ష్యాన్ని సంబంధిత శాఖ అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వర్షాలు కురిసిన తరువాతే మొక్కలు నాటేందుకు సిద్ధంగా పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే లక్ష్యంపై జిల్లా అటవీ శాఖ, పలు శాఖలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వివిధ పథకాల కింద గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన, పెరగకపోయిన వాటిని అటవీశాఖ అధికారులు పరిశీలించాలని సూచించారు. వర్షాలు కురిసిన తరువాతే ఏర్పాట్లు చేసి, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. నీటి పారుదల శాఖ స్థలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అటవీ ప్రాంతాలు, మున్సిపల్ డంపింగ్ యార్డులు, ఫారెస్ట్ అర్బన్ పార్క్, ఎక్సైజ్ శాఖ, నూతన రహదారుల వెంట మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వి సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో నర్సరీలు ఉండాలని స్పష్టం చేశారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించినమొక్కల లక్ష్యం మొత్తం 8,65,200 గా లక్ష్యాన్ని నిర్ణయించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఈ సమావేశంలో అధికారి సత్యనారాయణ డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం. జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాన జాడే లేదు... ఖరీఫ్‌కు గండం!

కొనసాగుతున్న వర్షాభావం..

సందిగ్ధంలో వరి, పత్తి సాగు

ఆకాశం వైపు ఆశగా రైతన్నల చూపులు

ప్రభాత వార్త కోనరావుపేట



ఖరీఫ్2026 సీజన్‌కు ప్రకృతి పరీక్ష పెడుతోంది. జూన్‌లో ఆలస్యంగా ప్రారంభమైన నైరుతి రుతుపవనాలు జులైలోనూ ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో మండలంలోని రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. చినుకు కోసం రోజూ ఆకాశం వైపు ఎదురు చూస్తున్న రైతులు.. పంటలు ఎలా కాపాడుకోవాలనే ఆలోచనలో సతమతమవుతున్నారు. వర్షాభావంతో వరి నాట్లు మందగించగా, పత్తి మొలకలు ఎండిపోయే ప్రమాదం నెలకొంది. జూన్‌లో కురిసిన స్వల్ప వర్షాలతో కొందరు రైతులు పత్తి విత్తనాలు చల్లగా, ఆ తర్వాత ఒక్క చినుకు కూడా లేకపోవడంతో మొలకలు నిలబడతాయో లేదోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండటంతో నేలలోని తేమ పూర్తిగా తగ్గిపోయి పంటల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు వరి నారుమళ్ల సిద్ధం చేసేందుకు కూడా రైతులు వెనుకంజ వేస్తున్నారు.

బోర్లే ఆధారం

ఖర్చులే భారంబోరుబావులపై ఆధారపడి వరి సాగు ప్రారంభించిన రైతులు పెరుగుతున్న విద్యుత్, సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురవకపోతే బోర్లలో నీరు తగ్గి పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందనే భయం వారిని వెంటాడుతోంది.

ఆశించిన సాగుకు బ్రేక్

వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం కోనరావుపేట మండలంలో ఈ ఖరీఫ్‌లో సుమారు 18 వేల ఎకరాల్లో వరి, 5 నుంచి 8 వేల ఎకరాల్లో పత్తి, మరో 2 వేల ఎకరాల్లో మొక్కజొన్న, కంది, పెసర, మినుము, నువ్వులు సాగు కావాల్సి ఉంది. అయితే వర్షాల లేమితో ఆశించిన మేర సాగు ముందుకు సాగడం లేదు.

సాధారణం కంటే తక్కువ వర్షపాతం

జూన్ 1 నుంచి జులై 12 వరకు మండలంలో 250-270 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 220-240 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. మండలంలోని 28 గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో కురిసిన వర్షపు తేమ కూడా ఎక్కువకాలం నిలవడం లేదు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు సూచన

వర్షాలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అధిక నీరు అవసరమయ్యే వరికి బదులుగా మొక్కజొన్న, పెసర, కంది, మినుము, నువ్వులు వంటి పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విత్తనాలు వేయాలని సూచిస్తున్నారు.

జులై-ఆగస్టు వర్షాలే కీలకం

జులై, ఆగస్టు నెలల్లో సాధారణ వర్షాలు కురిస్తే వరి, పత్తి పంటలు కొంతమేర గట్టెక్కే అవకాశముందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. లేకపోతే పూత, కాత దశల్లో తీవ్ర ప్రభావం చూపి దిగుబడులు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

రైతన్నల ఆశలన్నీ మేఘాలపైనే...

ఖరీఫ్ సీజన్‌కు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో చురుకుగా మారకపోవడంతో రైతుల ఆశలన్నీ మేఘాలపైనే నిలిచిపోయాయి. ఈ వారం రోజుల్లో మంచి వర్షాలు పడితేనే ఖరీఫ్ గట్టెక్కుతుంది..లేకుంటే ఈ సీజన్ రైతుకు మరో గట్టి దెబ్బ తప్పదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్‌హెచ్63 భూసేకరణ బాధిత రైతులకు

ఆర్బిట్రేషన్ విచారణ నిర్వహించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ రహదారి ఎన్‌హెచ్63 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.బుగ్గారం, చల్ గల్ గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 238 మంది అవార్డుదారుల కేసులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.అలాగే, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్‌హెచ్63 ప్రాజెక్టు డైరెక్టర్ (మంచిర్యాల) తరపు న్యాయవాది కూడా విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ జీసెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, న్యాయవాదులు, భూసేకరణ బాధిత రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

తొలగించని సూచిక బోర్డు..

వాహనదారులకు తప్పని తిప్పలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేసిన తప్పుడు సూచిక బోర్డు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారిపై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, తప్పుదోవ చూపుతున్న సూచిక బోర్డు కారణంగా ప్రయాణికులు అయోమయానికి గురవుతున్నట్లు తెలిపారు.సుమారు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ సూచిక బోర్డులో దిశలకు సంబంధించిన వివరాలు తప్పుగా ఉండటంతో కొత్తగా వచ్చే వాహనదారులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.తప్పుడు సూచిక బోర్డును వెంటనే తొలగించి, సరైన సమాచారంతో కొత్త సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని స్థానికులు, వాహనదారులు పలుమార్లు కోరినా స్పందన లేకపోవడం అధికారుల నిరక్ష్యానికి నిదర్శనమని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తప్పుడు సూచిక బోర్డును తొలగించి, సరైన దిశా నిర్దేశాలతో కూడిన కొత్త రహదారి సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పాంచజన్యం ద్వారా ఉచిత విద్య, వైద్యం అందిస్తాం

తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

పెద్దపల్లి, ప్రభాతవార్త: పాంచజన్యం ద్వారా ఉచిత విద్య, వైద్యం అందిస్తాం అని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా టీఆరఎస్ పార్టీ ఇంచార్జ్ సలేంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో విభిన్న పార్టీల నాయకులు కల్వకుంట్ల కవిత సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ శ్రీకృష్ణుడి శంఖం పాంచజన్యం పేరు మీదుగా దీనికి నామకరణం చేశామని చెప్పారు. ఈ పథకం కింద విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం అందించడమే ప్రధాన ధ్యేయమన్నారు. పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో ఎంతవరకు చదివితే అంతవరకు ఒక్క రూపాయి భారం పడకుండా ఉచిత విద్య అందిస్తామని, రాష్ట్రంలో ఎక్కడ జబ్బు తగ్గితే అక్కడ ఉచిత వైద్యం అందించే బాధ్యత తీసుకుంటామని అభయం ఇచ్చారు.